జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 203 విశాఖపట్నం | శుక్రవారం 24 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## పోలవరం ఎత్తు 41.15 మీటర్లే..

### తేల్చేసిన కేంద్రం



న్యూఢిల్లీ పోలవరంపై ముందు నుంచి అనుకుంటున్నఅనుమానాలే నిజమయ్యాయి.. ప్రాజెక్ట్ ఎత్తు విషయంలో ఎపి ప్రభుత్వానికి,కేంద్రానికి మధ్య కొన్ని రోజులుగా ఊగిసలాట కొనసాగింది.. ఈ నేపథ్యంలోనే పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకే పరిమితమని స్పష్టం చేసింది. అంత మేరకే నీటిని నిల్వ చేయనున్నట్లు తెలిపింది. తొలిదశ సహాయ, పునరావాసం కూడా అంత వరకేనని చెప్పింది. ఈ రోజు లోక్ సభ లో వైసీపీ ఎంపీ సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. "తొలిదశ సహాయ, పునరావాసం ఫిబ్రవరి 2023కే పూర్తి కావాల్సి ఉంది. 20,946 నిర్వాసిత కుటుంబాలకు సహాయం, పునరావాసం ఫిబ్రవరి 2023 నాటికే కల్పించాల్సి ఉంది. అవి ఇంకా పూర్తి చేయలేదు" అని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయం, పునరావాసాన్ని కల్పించిందని ప్రహ్లాద్ సింగ్ పటేల్ తెలిపారు. సహాయ, పునరావాసాలు ఈ ఏడాది మార్చి నాటికే పూర్తి కావాల్సి ఉన్నా అందులో జాప్యం జరిగిందని వివరించారు. దీంతో ప్రాజెక్ట్ నిర్మాణ పనులలో కూడా ఆలస్యం జరుగుతున్నదని వెల్లడించారు.

## పోలవరం అంటే వైఎస్ఆర్.. వైఎస్ఆర్ అంటే పోలవరం..: జగన్



అమరావతి: పోలవరం అంటే వైఎస్ఆర్.. వైఎస్ఆర్ అంటే పోలవరమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టు పనులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ పోలవరం అంటే వైఎస్సార్.. పోలవరాన్ని ప్రారంభించింది వైఎస్సారే.. అది పూర్తి చేసేది ఆయన కొడుకే.. పోలవరం అని పలికే అర్హత కూడా టీడీపీ లేదని విమర్శలు చేశారు. ఐదేళ్లలో చంద్రబాబు పోలవరానికి ఏం చేశారు..? దాచుకో, పంచుకో, తినుకో అనేది చంద్రబాబు విధానం అని ఆగ్రహించారు.టీడీపీ ప్రభుత్వం నిధుల పారుదల మీదే దృష్టి పెట్టింది.. పోలవరం అంటే చంద్రబాబుకు ఏటీఎం.. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా చెప్పారని ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు సీఎం జగన్. టీడీపీ హయాంలో ఎక్కువ ఆదాయం వచ్చే పనులు ముందు చేశారన్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.800కోట్లు ఆదా అయ్యాయన్నారు. స్పిల్ వే పనులు అసంపూర్తిగా వదిలేశారన్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రారంభించింది. అది పూర్తి చేసే ది ఆయన కొడుకే అని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి

## అనురాధ ఘన విజయం



అమరావతి : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మొత్తం 7 సీట్లకు ఎన్నికలు జరగగా... 6 సీట్లను వైసీపీ, ఒక్క సీటును టీడీపీ గెలుచుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో ఘన విజయం సాధించారు. వైసీపీ తరపున బొమ్మి ఇజ్రాయెల్ (22 ఓట్లు), ఏసురత్నం (22), పోతుల సునీత (22), సూర్యనారాయణరాజు (22), మర్రి రాజశేఖర్ (22) గెలుపొందారు. వైసీపీ ఇతర అభ్యర్థులు జయమంగళ వెంకటరమణ, కోలా గురువులుకు 21 ఓట్లు చొప్పున రావడంతో... రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో వెంకటరమణ అంతిమ విజయం సాధించారు. కోలా గురువులు ఓడిపోయారు. అయితే వైసీపీ నుంచి టీడీపీ అభ్యర్థికి క్రాస్ ఓటింగ్ ఎవరు చేశారనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## బహుజన రాజ్యాధికారమే పార్స్ లక్ష్యం...

### 26న వంద కులాల ప్రతినిధులతో పార్స్ సదస్సును విజయవంతం చేయండి

### ఆంధ్రప్రదేశ్ పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మరొక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆంధ్రప్రదేశ్ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ అన్నారు. పార్స్ ఆధ్వర్యంలో మార్చి 26వ తేదీన విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 100 కులాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని, పూలే అంబేద్కర్ ఆశయాలైన సమసమాజ స్థాపన కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బహుజన కులాల నాయకులు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రాష్ట్రం లో బహుజనులకు రాజ్యాధికార సాధన కోసం తీసుకోవలసిన నిర్ణయాలపై రాష్ట్రం నలుమూలల నుండి ఈ సదస్సుకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ ఒక రోజు సదస్సు కు గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంటరీ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన బహుజనులకు పిలుపునిచ్చారు.పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ఉన్న ప్రతి ఒక్క పార్స్ సభ్యులు, బహుజనులు, అభ్యుదయవాదులు పార్స్ లోని 100 కులాలు వారు,వారి కుల సంఘ నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నమ్మి అప్పారావు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజ్ ఠాక్రే వార్నింగ్‌తో దర్గాను కూల్చివేసిన బీఎంసీ అధికారులు



ముంబై : దేశ వాణిజ్య రాజధాని ముంబై మహీం బీచ్‌లో దర్గా అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఆరోపించడంతో గురువారం బీఎంసీ అధికారులు దర్గాను కూల్చివేశారు. ఆక్రమిత భూమిలో అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని ఠాక్రే ఆరోపించారు.మహీం తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన దర్గాను బీఎంసీ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కూల్చివేశారు. కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు శిథిలాలను ట్రక్కుల్లో తరలించారు. కాగా రాజ్ ఠాక్రే గుడిపడ్వా సందర్భంగా మాట్లాడుతూ ముంబైలోని మహీం తీరంలో అక్రమంగా దర్గా నిర్మాణం చేపట్టారని ఆరోపిస్తూ ఓ వీడియోను ప్రదర్శించారు.ఇది ఎవరి దర్గా అని ఆయన ప్రశ్నిస్తూ రెండేండ్ల కిందట ఈ దర్గా లేదని, అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించని పక్షంలో అదే స్థలంలో తాము భారీ గణపతి ఆలయాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. దర్గా డ్రోన్ ఫుటేజ్‌ను ఎంఎన్ఎస్ అధికారిక ట్విట్టర్ ఖాతా షేర్ చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మహీం బీచ్‌లో ఈ అక్రమ నిర్మాణం జరిగిందని రాజ్ ఠాక్రే దుయ్యబట్టారు.

## పార్లమెంట్ గేట్ నెంబర్ 1 వద్ద విపక్షాల నిరసన..



న్యూఢిల్లీ: అదానీ సంక్షోభంపై సంయుక్త పార్లమెంటరీ సంఘంతో దర్యాప్తు చేపట్టాలని పార్లమెంట్‌లో విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇవాళ కూడా పార్లమెంట్‌లోని గేటు నెంబర్ 1 వద్ద.. భారత రాష్ట్ర సమితితో పాటు అన్ని విపక్ష పార్టీలు నిరసనలో పాల్గొన్నాయి. అదానీ ఇష్యూపై జేపీసీ వేయాలని కోరుతూ ఎంపీలు నినాదాలు చేశారు. రెండో దఫా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి విపక్షాలు వరుసగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో లోక్‌సభ, రాజ్యసభలు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే రద్దు అవుతున్నాయి. ఇవాళ కూడా రెండు సభలను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. మరో వైపు ప్రతిష్టంభన తొలగించేందుకు రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధనకర్ ఇవాళ విపక్ష ఫ్లోర్ లీడర్లతో భేటీ అయ్యారు. ఆయన తన ఛాంబర్‌లో వారితో మాట్లాడారు. సభను సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ముచ్చటించారు. కానీ రాజ్యసభను ఇవాళ కూడా యధావిధిగా వాయిదా వేశారు.



## మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యల వెనుక దురుద్దేశం లేదు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : మోదీ ఇంటి పేరు కలిగినవారంతా దొంగలేననే అర్థం వచ్చేలా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపగా ప్రధాని మోదీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గుజరాత్ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో రాహుల్ గాంధీని దోషిగా తేల్చిన న్యాయస్థానం.. రెండేండ్లు జైలు శిక్ష విధించింది. అయితే తీర్పు వెలువడే ముందు కోర్టు ఎదుట హాజరైన రాహుల్ తన ఉద్దేశం సరైందేనని, దురుద్దేశంతో తాను మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. మోదీ ఇంటి పేరును ఉద్దేశించి కర్ణాటకలో 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.దొంగలందరి ఇంటిపేరు మోదీయే ఎందుకంటూ..? ఆయన ప్రశ్నించారు.



# ఎమ్మెల్యే వసంత పై కొందరు అసత్య ప్రచారాలు చేయడం అమానుషం.. వైకాపా నేతలు మండిపాటు



జి.కొండూరు, ప్రజాపాలన, ప్రతినిధి,మార్చి 23: మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పై కొందరు పని కట్టుకొని,చీటికి-మాటికి సోషల్ మీడియా వేదిక గా, అసత్య ఆరోపణలు చేస్తుండటం అమానుషమని, పలువురు వైకాపా నేతలు పత్రిక ముఖంగా మాట్లాడుతూ,ఆవేదన చెందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చే 2024 ఎన్నికల్లో మైలవరం నియోజవర్గం నుండి ఎమ్మెల్యే వసంతకు టికెట్ రానీయకుండా చేసేటందుకు కొందరు కుట్రలు పన్నుతూ, నిరాదర ఆరోపణలు చేస్తూ, తాత్కాలిక శునకానందం కొందరు పొందుతున్నారని,వైకాపా నేతల పలువురు తెలిపారు. ఎమ్మెల్యే వసంత డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని, నీతి-నిజాయితీ నిబద్ధత కలిగిన మంచి నాయకుడని, ముక్కు సూటిగా మాట్లాడటం వసంత నైజం మని, ఎదుటివారిని కించపరచే విధంగా హేళనగా మాట్లాడటం, ఎమ్మెల్యే వసంతకు తెలియదని, అలాంటి నాయకుడి పై కొందరు దుష్ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని పలువురు వైకాపా నేతలు ఆరోపిస్తుండటం విశేషం చెప్పవచ్చు. మైలవరం నియోజకవర్గం లో గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే వసంత మంచి పాలన అందించిన విధానంలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని, ఆయనపై నియోజకవర్గ ప్రజల మనసుల్లో అమితమైన ప్రేమ వుందని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా!నియోజకవర్గ ప్రజల నుండి ఎమ్మెల్యే వసంతను దూరం చేయలేరని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వసంత పై ఎన్నికల్లో గెలుపొంద లేక దిగజారుడు రాజకీయాలు కొందరు చేస్తున్నారని పలువురు వైకాపాల నేతలు ఆరోపిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే వసంత మైలవరం నుండి పోటీ చేస్తారని,"సింహం సింగిల్" గా వచ్చినట్లు ఎమ్మెల్యే వసంత కూడా సింగిల్ గానే పోటీ చేస్తారని, ఆయన పై ఎంతమంది గ్రూపులుగా కట్టి,కలిసి వచ్చిన ఎమ్మెల్యే వసంత అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం తధ్యమని వైకాపా నేతలు బహిరంగనే సవాల్ విసురుతున్నారు.

ఈ మధ్యకాలంలో కొందరు కులమును బూచిగా చూపుతూ, బీసీ వర్గ తత్వాలతో,నియోజకవర్గ ఓటర్లను రెచ్చగొడుతూ, కొందరు వసంత పై కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, కానీ నియోజవర్గంలో ఓటర్లు మాత్రం ఎమ్మెల్యే వసంత వైపే, ఉన్నారని,దిగజారిన రాజకీయాలు చేస్తున్న కొందరు ఎన్నికల తర్వాత రాజకీయంగా సమాధి కావడం ఖాయమని వైకాపా నేతలు బహిరంగానే ఆరోపిస్తుండటం విశేషం!

# ఎండోమెంట్ కార్యాలయంలో రికార్డుల దగ్ధం





నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని శ్రీ రఘునాధ స్వామి ఆలయ కార్యనిర్వహరణ అధికారి కార్యాలయం లో రికార్డులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఎండోమెంట్ కార్యాలయంలో గురువారం తెల్లవారుజామున రికార్డులను దగ్ధం చేసినట్లు తెలుస్తోంది. ఎండోమెంట్ కార్యాలయ ప్రధాన ద్వారం తాళాలు, కార్యాలయంలో ఉన్న బీరువాలను పగలగొట్టి రికార్డులను బయటకు తెచ్చి అగంతకులు దగ్ధం చేశారు. ఎప్పటిలాగానే ఉదయం విధులకు హాజరైన సిబ్బంది కంటపడటంతో అధికారులకు సమాచారం చేరవేశారు. హుటాహుటిన కార్యాలయానికి చేరుకున్న ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి తల్లాప్రగడ విశ్వేశ్వరరావు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనలో 3,600ఎకరాల భూముల కౌలుదారుల వివరాలతో కూడిన రికార్డులు,పలు ఆలయ రికార్డులు అగ్నికి ఆహుతయ్యాయి. అగంతకులు దగ్ధం చేసిన ఘటనపై పలు అనుమానాలతో,పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ ఈవో విశ్వేశ్వరరావు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ లు పరిశీలించి విచారణ చేపట్టిన రూరల్ పోలీసులు. ఈ మేరకు నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**క్లూస్ టీం వేలిముద్రల సేకరణ:**
నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రఘునాథ స్వామి వారి ఆలయ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో అగంతకులు రికార్డులను దగ్ధం చేసిన ఘటనలో జిల్లా కేంద్రమైన ఏలూరు నగరం నుండి క్లూస్ టీం గురువారం గొల్లపల్లి చేరుకుంది. సంఘటన పరిశీలించిన టీం, పూర్తిస్థాయిలో పరిశోధిస్తూ అగంతకుల వేలిముద్రలను సేకరిస్తున్నారు.

**దగ్ధం పై పలు అనుమానాలు:**
గొల్లపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రఘునాథ స్వామి వారి ఆలయానికి చెందిన 3600 ఎకరాల భూమి వ్యవహారంలో, కాకుంటే శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి ఇటీవల చోటు చేసుకున్న వివాదాల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుని ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

క్లూస్ టీం వేలిముద్రల సేకరణ, పోలీసుల క్షేత్రస్థాయి విచారణ, సిసి ఫుటేజ్ ల రికార్డులతో అసలు అగంతకులు బహిర్గతం కానున్నారు. ఇదిలా ఉండగా 1980 ల నుండి శ్రీ రఘునాథ స్వామి వారి ఆలయానికి చెందిన భూముల వివాద వ్యవహారం కొనసాగుతోందని స్థానికులు తెలియజేస్తున్నారు. ఎటు నుండి ఎటుకు ఈ వ్యవహారం మారనందోనని పలు ప్రజాసంఘాల నేతలు, పలువురు సామాజికవేత్తలు ఎదురు చూస్తున్నారు.

# ఏపీ విద్యా సంస్కరణలను అభినందించిన కేంద్రం



విజయవాడ, ప్రజాపాలన, ప్రతినిధి : విద్యాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, సంస్కరణలు, కృషి ఆచరణీయమని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు అభినందించినట్లు పాఠశాల విద్యాశాఖఉన్నతాధికారులు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి వార్షిక పని ప్రణాళిక , ప్రాజెక్టు అప్రూవల్ బోర్డ్, వచ్చే విద్యా సంవత్సరానికి కావలసిన నిధుల కేటాయింపు గురించి కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీసంజయ్ కుమార్ నేతృత్వంలో సమీక్ష సమావేశం బుధవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో మన రాష్ట్రం తరఫున పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ప్రవీణ్ ప్రకాష్ , పాఠశాల విద్యాశాఖ కమీషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు శ్రీ ఎస్.సురేష్ కుమార్ ప్రాతినిధ్యం వహించారు. పాఠశాల విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్షా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన రాష్ట్రం లోని అమలు చేస్తున్నపాఠశాలలకు మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీ, బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, డిజిటల్ విద్యా విధానంలో భాగంగా ట్యాబులు పంపిణీ తదితర కార్యక్రమాలు, సమగ్ర శిక్షా ఆవిష్కరణల గురించి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ప్రవీణ్ ప్రకాష్ వివరించగా, కేంద్ర ప్రభుత్వం నుండి విద్యామంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు ప్రశంసల జల్లులు కురిపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అమ్మఒడి, విద్యాకానుక, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్, స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాల అమలులో భాగంగా సమగ్ర శిక్షా లక్ష్యసాధనలో ఆంధ్రప్రదేశ్ మిగిలిన రాష్ట్రాల కంటే ముందు ఉందని కొనియాడారు. మిగతా రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శనీయమని పేర్కొన్నారు. వార్షిక నిధులు కేటాయింపులో భాగంగా గత విద్యా సంవత్సరంలో రూ. 2626.52 కోట్లు నిధులు ఆమోదించగా, అందులో 95 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయగలిగిందని తెలిపారు. గత నాలుగేళ్లలో పోలిస్తే 35 శాతం కన్నా ఎక్కువ ఖర్చు జరిగిందని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గానూ అదనంగా 10% నిధులు (సుమారు రూ. 2888 కోట్లు) మంజూరుకు ప్రాథమికంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## దుర్వాసనరహితమైన మార్టిన్ స్మార్ట్ + ఆరంభించిన మార్టిన్

విజయవాడ,మార్చి20:మార్టిన్ స్మార్ట్ ం కు మార్టిన్, భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఇళ్లల్లో ఉపయోగించే కీటకనాశిని బ్రాండ్, తమ శాస్త్రీయంగా నిరూపించబడిన ఆధునిక లిక్విడ్ వేపొరైజర్ మార్టిన్ స్మార్ట్ ం ను చెన్నై వీఆర్ మాల్ లో పీవీఆర్ సినిమా ప్రద వినియోగదారులలను నిమగ్నం చేయడం ద్వారా. ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది. భారతదేశపు అత్యంత వేగవంతమైన మరియు అత్యంత శక్తివంతమైన సూత్రీకరణ లి, ద మార్టిన్ స్మార్ట్ ం లిక్విడ్ వేపొరైజర్ ఎలాంటి రసాయనక దుర్వాసన లేకుండా దోమలు నుండి గొప్ప రక్షణను కేటాయిస్తుంది.ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, సౌరభ్ జైన్, రీజనల్ మార్కెటింగ్ డైరక్టర్, హైజీన్, రెకిట్-దక్షిణాసియా ఇలా అన్నారు, “నవ్యత ఎల్లప్పుడూ మార్టిన్ నరనరాల్లో భాగంగా ఉంది మరియు దోమలు వలన కలిగే వ్యాధులు నుండి కుటుంబాన్ని కాపాడటాన్ని నిర్ధారించడానికి గొప్ప పరిష్కారాలు అందచేయడం ద్వారా మారుతున్న వినియోగదారుల అవసరాలకు సేవలు అందించే దిశగా మేము పని చేస్తాము. కొత్తగా విడుదల చేయబడిన, శాస్త్రీయంగా నిరూపించబడిన మార్టిన్ స్మార్ట్ ం మెరుగుపరచబడిన మస్కిటో రిపెల్లెంట్ పరిష్కారంతో రక్షణ పరిమితిని పెంచింది. దీనికి భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన సూత్రీకరణ ఉంది.

## ప్రముఖ కవి మిరప మహేష్ కు ఉగాది పురస్కారం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏటేటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అందించే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారంను 2023 సంవత్సరానికి గానూ జగ్గంపేటకు చెందిన ప్రముఖ కవి, రచయిత మిరప మహేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా మిరప మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి పదిమంది ప్రముఖ కవులను పురస్కార కమిటీ ఎన్నిక చేసిందని వారిలో తనను కూడా ఎన్నికజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ రీతిలో ఆద్యంతం అద్భుతంగా జరిగిన ఉగాది సంబరాల్లో భాగంగా నిర్వహించిన కవిసమ్మేళనం అనంతరం రాష్ట్ర బి. సి వెల్ఫేర్ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ చేతులమీదుగా శుభకృత్ నామ ఉగాది పురస్కారం అందుకున్నాని, భవిష్యత్తులో మరిన్ని మంచి సామాజిక ఇతివృత్తంగా కవితలు రాస్తూ సాహితీలోకానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ సందర్భంగా తనను పురస్కారం కోసం ఎన్నిక చేసిన మంత్రి వేణుగోపాల్ నేతృత్వంలోని కమిటీకి ,ఆలయ ఈ. ఓ కి, సమన్వయ కర్త ఆరవ విస్సు కి కృతజ్ఞతలు తెలిపారు..

## నగర యువజన సమైక్య బెవర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ కి. నివాళులు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఉప్పలపాటి రామచంద్ర రాజు భవనం దగ్గర 92వ భగత్ సింగ్ వర్ధంతి కుందిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో విజయవాడ నగర యువజన సమైక్య కార్యదర్శి బెవర శ్రీనివాసరావు సర్దార్ భగత్ సింగ్ ఫోటోకి పూలదండ వేసి నివాళులర్పించగా భగత్ సింగ్ భారత దేశానికి గర్వించదగ్గ మహనీయుడు 76 ఏళ్ల స్వాతంత్రంలో ఎందరో మహానుభావులు రాజ్ గురు సుఖ్ దేవ్ అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు దేశానికి ప్రాణాలు అర్పించి స్వాతంత్రం తెస్తే కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అధికారం కోసం కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రజలను బిచ్చగాళ్లను చేస్తున్నారు. చదువుకున్న యువకులకు ఉపాధి లేదు. పరిశ్రమలు లేవు. అప్పులు తెచ్చిపెట్టి దేశాన్ని ఊబిలోకి తోశారు యువకులు ఇప్పటికైనా స్పందించి దేశాన్ని కాపాడుకోకపోతే మనకు భవిష్యత్తు ఉండదని విమర్శించారు ఈ కార్యక్రమంలో రాజగిరి హేమంత్ కొరగంజి శీను బి రాజు జే జగదీష్ ఎం మున్నా ఎన్ ప్రసాద్ టి సూర్య బి దినేష్ కే తరుణ్ ఎస్ సత్యనారాయణ ఎస్ శీను పాల్గొన్నారు

## సహస్ర చండీ యాగంలోపాల్గొననున్న శ్రీ శాంత రాజరాజేశ్వరీ మూకాంబికా పీఠం(చెన్నై) పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శాంత అమ్మ వారు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ రాజరాజేశ్వరి మూకాంబిక పీఠం (చెన్నై) పీఠాధిశ్వరి సద్గురు మాత పూజ్య శ్రీ శాంత అమ్మవారు విజయవాడలో జరుగనున్న సహస్ర చండీ యాగంలో పాల్గొంటారని శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు గురువారం శక్తి పీఠంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. చెన్నైలో మూగాంభీక పీఠంలో అమ్మవారి ని స్వయంగా కలిసి విజయవాడలో ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీ వరకు జరిగే సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందించామని అలాగే యాగం ప్రాంగణంలో 72 అడుగులు మహా చండీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆ మాతాజీ కి వివరించగా ఆమె ఎంతగానో స్పందించారని ఆయన తెలిపారు.

## మనందరం సమీక్ష కృషితో రంజాన్ పండుగని ఆనందంగా జరుపుకుందాం: ఏసిపి హనుమంతరావు


విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్



రాయల్ హోటల్ సమీపంలోని ఫంక్షన్ హాల్లో .ఏసిపి హనుమంతరావు. వన్ టౌన్ మైనార్టీ నేతలు నాయకులు తో సమావేశం ఏర్పాటల్లో మాట్లాడుతూ .రంజాన్ మాసం సందర్భంగా వన్ టౌన్. మరియు వించిపేట. విస్లాంపేట ప్రాంతంలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీ సోదరులందరూ కలిసికట్టుగా ఉంటూ భక్తి శ్రద్ధతో ప్రతి ఒక్కరు రంజన్ మాసంలో దైవ సేవలో ఆనందంగా కలపాలని ముస్లిం సోదరులందరికీ. ఏసిపి హనుమంతరావు రంజాన్ శుభాకాంక్షలుతెలియజేశారు. హిందూ ముస్లిం క్రైస్తవ భాయ్ భాయ్ అంటూ ఇప్పుడు ఇలాగే ఐకమత్యంగా కలిసికట్టుగా ఉండాలని కోరారు..ఈ సంవత్సరం హలీం స్టాల్స్ పాయింట్ వచ్చేటువంటి టూ వీలర్స్ వెహికల్ కి ఐదుసార్లు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ఏ సి పి తెలిపారు... అలాగే ఈ నెల రోజులు పాటు రంజాన్ సందర్భంగా మైనార్టీ సోదరులకు ఎటువంటి ఇబ్బంది ఎదురైనా నాదృష్టికి తీసుకురావలసిందిగా ముస్లిం మైనార్టీ నాయకులకు. సోదరులకు తెలిపారు ఈ సమావేశంలో. స్థానిక కార్పొరేటర్లు హర్షద్.. పూర్ణచందర్రావు...కొత్తపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్. సిఐ. సుబ్రహ్మణ్యం. ఎస్సైలు. శేఖర్ .షబ్బీర్. ఈ సమావేశంలో స్థానిక మైనార్టీ పెద్దలు. వ్యాపారస్తులు . హలీం స్టాల్స్ వ్యాపారులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ మల్లికా బేగం రంజాన్ శుభాకాంక్షలు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పవిత్ర రంజాన్ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలో మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజానీకానికి మైనార్టీ సోదరి సోదరీమణులందరికీ రంజన్ నెల ప్రారంభం సందర్భంగా మైనార్టీలందరికీ రంజాన్ శుభాకాంక్షలు.. విజయవాడ నగర మాజీ మేయర్ మల్లికా బేగం.



## ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి



కారంపూడి..మార్చ్23...ప్రజాపాలన... ప్రతినిధి.... సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 92 వ వర్ధంతి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా అమరవీరులకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ 23 వేటనే బ్రిటిష్ వాళ్ళ ఉరికంబానికి చిరునవ్వుతో ముద్దాడిన ధీరశాలి సర్దార్ భగత్ సింగ్ అని ఆయన అన్నారు .దేశంలో ఉన్న యువకులందరూ భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు .ఆయన ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని ఆయన అన్నారు. భగత్ సింగ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ సాధించిన పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం రావడం జరిగింది. ఇప్పుడున్న పాలకులు ఈ స్వతంత్రాన్ని నీరుగార్చి కులాల పేరుతో మతాల పేరుతో విభజించి పరిపాలన చేస్తున్నారు వాటన్నింటినీ ఎదుర్కోవాలంటే వామపక్ష భావాజాలం ఉన్న అందరూ కూడా కలిసి కట్టుగా ఉద్యమ బాట నడవాలని ఈ ఉద్యమ బాటలో యువత ముందుండాలని ఆయన కోరారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 92వ వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ అప్పుడు ఉన్నటువంటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఈ ముగ్గురు కలసి పోరాటం చేయడం జరిగింది . సైమన్ గో బ్యాక్ అంటూ వారు నినదించారు .భారతదేశానికి పూర్తి స్వాతంత్రం కావాలని ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ వువెత్తునచాటి బ్రిటిష్ వారిపై తిరగబడ్డ ధీరుడు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు. వారి బాటలో ఇప్పుడు ఉన్నటువంటి యువకులందరూ ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఇప్పుడున్న పాలకులు ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ ఉంటే మనందరం చూస్తూ ఊరుకోవాలా అని ఆయన అన్నారు .కాబట్టి ఈ ప్రభుత్వాన్ని గద్దించాలంటే అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కారంపూడి పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు, షేక్ సుభాని ,ఏఐవైఎఫ్ నాయకులు జింకల కోటేశ్వరరావు ,నక్క పార్వతమ్మ, శశిదేవి ,ఎర్రయ్య ,గాలం శీను ,సిహెచ్ నాగేశ్వరావు మొదలగువారు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



నరసాపురం, మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ సిహెచ్. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రం, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, కళాకృతుల తయారీ, తడి, పొడి చెత్త సేకరణ, సంపద తయారీ తదితర విభాగాలలో కృషి చేస్తున్న మహిళలు, మైక్రో ఎంటర్ ప్రైజస్, నాన్ గెజిటెడ్ ఆర్గనైజేషన్లు వారు అవార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 27 లోగా తమ సచివాలయంలో గాని, పారిశుద్ధ్య కార్యదర్శులకు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలకు గాని దరఖాస్తులు అందజేయాలని జూన్ 5 న పర్యావరణ దినోత్సవం సందర్భముగా ఈ అవార్డులు అందజేయబడునని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు. తెలియజేశారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

## రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి,) : పల్నాడు జిల్లాలో ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలు, గాలులకు వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. మార్చి 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాలలో అకాల వర్షాలు, గాలులకు అనేక వ్యవసాయ, ఉద్యాన పంట నష్టం వాటిల్లునట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అకాల వర్షాలు, గాలులకు పలు రకాల పంటలు వేసి తీవ్రంగా నష్టపోయిన రైతుల వివరాలు, దెబ్బతిన్న పంటల అంచనాలను తయారుచేసి జిల్లా కలెక్టర్ ద్వారా నివేదిక పంపాలని ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. పల్నాడు జిల్లాలో అత్యధికంగా వరి మిరప మొక్కజొన్న మామిడి అరటి మునగ వంటి ఇతర పంటలు కూడా అకాల వర్షాలకు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారని వివరించారు. రైతులకు జరిగిన నష్టం పై ఆయా శాఖల అధికారుల ద్వారా అంచనాలను తయారుచేసి జిల్లాలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందరికీ తెలిసేలా సోషల్ ఆడిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల మార్చి 30వ తేదీ వరకు పంటలు దెబ్బతిన్న రైతులు వారి వివరాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ శాఖకు అందిన సమాచారం మేర సుమారు 1800 హెక్టార్ల పంట నష్టం, ఉద్యాన శాఖ ద్వారా సుమారు 150 హెక్టార్ల పంట నష్టం జరిగినట్లు నివేదికల ఆధారంగా తెలిసిందన్నారు. పంట నష్టం అంచనాల వివరాల నమోదుకు మార్చి 30వ తేదీ వరకు ప్రభుత్వం రైతులకు అవకాశం ఇచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఏ ప్రాంతంలో అకాల వర్షాలు, గాలులకు పంట నష్టం వాటిల్లినా బాధిత రైతులు తప్పనిసరిగా వారి ప్రాంతాలలోని రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారుల ద్వారా సమాచారం అందించి, పంటల నష్టం అంచనా వివరాలను అందజేయాలని రైతులకు మంత్రి సూచించారు. పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు కు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తప్పనిసరిగా ఇన్ పుట్ సబ్సిడీ నివేదిక అందిన నెల రోజులలోపు అందించడం జరుగు తుందన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని 100% పరిహారం ఇవ్వక పోయినాప్పటికీ, మూడు నెలల లోపు రైతులకు కొంతమేర పరిహారం, సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ సామాగ్రి, భీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని మంత్రి అంబటి రాంబాబు గుర్తు చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీన రైతు భరోసా కేంద్రాలలో పంట నష్టం వివరాలను తయారుచేసి, సోషల్ ఆడిట్ తర్వాత మూడవ తేదీన ప్రభుత్వానికి నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా పంపుతామని మంత్రి వివరించారు. సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను తెలిపారు. అకాల వర్షాలు గాలుల వలన దెబ్బతిన్న పంటల వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని, కొన్ని పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. గతంలో మాదిరిగా అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు సాగు చేసే పంటలకు నష్టపరిహారం అందాలంటే ఏడాది పాటు రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, దానిని అధిగమించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంటనే బాధిత రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అందించడం జరుగు తుందన్నారు. పంట నష్టం జరిగిన తరుణంలో రైతు బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయడం, ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు సకాలంలో సహకారం అందించడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. మాచర్ల తో పాటు ఇతర ప్రాంతాలలో కొన్నిచోట్ల అకాల వర్షాలకు గొర్రెలు (మూగ జీవాలు) ప్రాణాలను కోల్పోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, పశుసంవర్ధక శాఖ ద్వారా వాటి నివేదికలను ఆధారంగా చేసుకొని, బాధితులకు పరిహారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. పల్నాడు జిల్లాలో రైతులు ఎవ్వరూ పంట నష్టపరిహారం విషయంలో ఆందోళన చెందకుండా ఉండాలని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్క బాధిత రైతుకు ప్రభుత్వం మేలు చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండా రెడ్డి పాల్గొన్నారు.

## నీటి పాలవుతున్న రైతన్న కష్టం....



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 23 ప్రజాపాలన ప్రతినిధి,) భారతీయ జనతాపార్టీ పల్నాడు జిల్లా కిసాన్ మోర్చాఅధ్యక్షుడు వేగేశ్న అంజిరాజు,ప్రధాన కార్యదర్శి వడ్లమూడి వెంకయ్య చౌదరి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను, మిర్చి కల్లాలను గురువారం పరిశీలించడం జరిగినది. పంట నష్టం గురించి రైతులతో చర్చించడం జరిగినది.రైతులు ఈ అకాల వర్షాలకు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నేలపాలు అయినవి చెప్పారు .పంట నష్టం తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులతో కూడిన వర్షాలకు మొక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అప్పు చేసి సాగు చేసే రైతన్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయని పెట్టుబడులు భారీగా పెరిగి ఎరువులు పురుగుమందుల ధరలు అధికంగా ఉన్నాయని వాటికి ఈ ప్రకృతి వైపరీత్యాలు తోడయ్యి రైతును ఆర్థికంగా కుంగదీస్తున్నాయని వారు వాపోయారు. ఈ సందర్భంగా నరసరావుపేట బిజెపి అసెంబ్లీ ఇన్-ఛార్జ్ రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగ పంటల వివరాలను వ్యవసాయ, రెవిన్యూశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం తక్షణమే అందించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ శ్రీనివాసరావు , ఇత్తడి కిరణ్ ఎస్సీ మోర్చా స్టేట్ సెక్రటరీ, అమ్మ జిలాని మైనార్టీ మోర్చా స్టేట్ కార్యవర్గ సభ్యులు, కామినేని హనుమంతరావు జిల్లా జనరల్ సెక్రెటరీ, శంఖుల చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంద్రపాటి సత్యనారాయణ నరసరావుపేట రూరల్ మండల అధ్యక్షులు, కాటా అంజనారెడ్డి రొంపిచర్ల మండల అధ్యక్షులు, దారా సుబ్బరాయ గుప్తా పట్టణ యువమోర్చా అధ్యక్షులు, వీరమల్ల వెంకటేశ్వరరావు , వాసంశెట్టి పరమేష్ ,ఏలూరి మల్లికార్జునరావు జొన్నలగడ్డ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం





పొన్నూరు మార్చ్23( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలో గురువారం క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్షయ వ్యాధి సోకిన రోగులు వైద్యుల సూచనలను సలహాలు పాటిస్తూ ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. క్షయ వ్యాధి లక్షణాలను వివరిస్తూ, నివారణ చర్యలపై నర్సింగ్ విద్యార్థులు లఘు నాటిక, నృత్య రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ డాక్టర్ మోహన్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ షేక్ మీర్ హుస్సేన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శివ గోపాల్, డాక్టర్ ఆదిల్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ హేమలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల ను 34 శాతం నుండి 24 శాతం తగ్గించిన ఘనత వైయస్సార్ ప్రభుత్వానిది: టిడిపి బీసీ సెల్ నాయకులు



పల్నాడు జిల్లా ., నరసరావుపేట. మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి.,) బీసీ రిజర్వేషన్ 34 శాతం నుండి 24% వైఎస్ఆర ప్రప్రభుత్వాని దే అని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం బీసీ సామాజిక వర్గాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సేల్ అధ్యక్షులు తిరుమల కొండ నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోయిగా పరిపాలన చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి, అందరికీ సమన్యాయం చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ అవి కుర్చీలకే పరిమితం అని, ఆ కార్పోరేషన్ లో నిధులు లేవని తెలిపారు. నరసరావుపేట పార్లమెంటుతో పాటు రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీలపై దాడులు జరుగుతున్నాయని, 2024లో జరగబోయే ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని, ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయకుండా, రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేస్తు, బీసీల ద్రోహిగా జగన్ పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి హయంలో బీసీలకు ఇచ్చిన సబ్సిడీలు ఎత్తివేశారని,బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని, బీసీలకు చిన్న చూపు చూస్తున్న వైసిపి ప్రభుత్వం అని, మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు తెలుగుదేశం కైవాసం చేసుకోవటం తెలుగుదేశం పార్టీకి శుభసూచకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సేల్ అధ్యక్షులు తిరుమల కొండ నరసింహారావు అధ్యక్ష వహించిన. ఈ కార్యక్రమంలో రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, దాసరి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు,బట్రాజు సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రత్తిగుడుపు ప్రసన్నాంజనేయ రాజు, బీసీ సెల్ సీనియర్ నాయకులు కొర్నేపాటి సంజీవరావు, నరసరావుపేట తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దమ్మాటి మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ కొలిపాక చంద్రశేఖర్, నరసరావుపేట నియోజకవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంచాల అంకాలు, నరసరావుపేట నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు చెరుకూరి నరసింహారావు, నరసరావుపేట నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనిగిరి బాల మురళీకృష్ణ, నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రజక సాధికార కమిటీ కన్వీనర్ ఫణిదం బోసు, నరసరావుపేట పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాసరావు, నరసరావుపేట మండలం బిసిఎల్ కార్యదర్శి మల్లికార్జున చారి, మాజీ కౌన్సిలర్ తురక వీరాంజనేయులు, బీసీ సెల్ వడ్డెర సీనియర్ నాయకులు అంకమ్మ, వడ్డెర సంఘం బీసీ సెల్ యువనాయకులు దేవళ్ళ అనిల్ కుమార్, బీసీ సెల్ టిడిపి సీనియర్ నాయకులు బత్తుల చిన్న నరసింహ, పట్టణ పదో వార్డు టిడిపి అధ్యక్షులు నరేంద్ర వరపు దుర్గా గణేష్, ఇర్లపాడు సర్పంచ్ గొల్లప్రోలు రామాంజనేయ, రొంపిచర్ల మండలం బిసి సెల్ నాయకులు డి. సాంబశివరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 24, మార్చి 2023

## ప్రసార చార్జీలు-మోడీ ప్రభుత్వ మాయాజాలం

గత మూడేళ్లలో మార్కెట్లో స్వల్పకాలిక కొనుగోళ్లను కూడా చేర్చి పీక్ డిమాండ్ ఆధారంగా ఐఎస్టిఎస్ చార్జీలు వర్తించే సామర్థ్యాన్ని సిఇఆర్సి తాజా ఉత్తర్వు ప్రకారం లెక్కగడుతున్నారు. అంటే, వినియోగించని ప్రసార సామర్థ్యాన్ని కూడా వినియోగించినట్లుగా పరిగణించి డీమ్డ్ జిఎన్ఎ సామర్థ్యాన్ని లెక్కగడుతున్నారు. దీంతో ఎ.పి డిస్కంలకు 1750 మె.వా గా ఉన్న ఎల్టిఎ సామర్థ్యం 4516 మె.వా డీమ్డ్ జిఎన్ఎ సామర్థ్యంగా పిజిసిఐఎల్ లెక్కగట్టి అధిక చార్జీలను వసూలు చేస్తున్నది. ఎ.పి డిస్కంలు ఈ విధంగా చెల్లించాల్సిన ఐఎస్టిఎస్ చార్జీలు నెలకు రూ.130 కోట్లకు పెరిగాయి. విద్యుత్ రంగంలో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను రాష్ట్రాలపై రుద్దేందుకు కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్సి) ఒక ఉపకరణంగా మారింది. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, ఆదేశాలకు అనుగుణంగా సిఇఆర్సి ఉత్తర్వులు, రెగ్యులేషన్లు జారీ చేస్తుంది. వాటిని రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లు అనుసరిస్తున్నాయి. కేంద్ర విద్యుత్ సంస్థలు, అంతర్ రాష్ట్ర విక్రయాలు చేసే విద్యుత్ సంస్థలు సిఇఆర్సి నియంత్రణ పరిధిలో ఉండటం ఇందుకు మార్గాన్ని సుగమం చేస్తున్నది. ఒక రాష్ట్రానికి చెందిన డిస్కంలు కేంద్ర విద్యుత్ సంస్థల నుండి, రాష్ట్రం బయట నుండి మార్కెట్లో, విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా, ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌ను సరఫరా చేసేందుకు కేంద్ర విద్యుత్ ప్రసార సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పిజిసిఐఎల్) ప్రసార వ్యవస్థను వినియోగించుకోవాలి. ఇందుకు చెల్లించాల్సిన ప్రసార చార్జీలను సిఇఆర్సి నిర్ణయిస్తుంది. అంతర్ రాష్ట్ర విద్యుత్ ప్రసారానికి చెల్లించాల్సిన చార్జీలను (ఐఎస్టిఎస్) చాలా అన్యాయంగా సిఇఆర్సి పెంచుతున్నది. గతంలో ఉన్న సిఇఆర్సి రెగ్యులేషన్ల ప్రకారం ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కేంద్ర విద్యుత్ ఉత్పత్తి స్టేషన్ల నుంచి పిజిసిఐఎల్ ప్రసార వ్యవస్థను వాడుకుంటున్న సెంబ్ కార్ప్ వంటి ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టుల నుండి సరఫరా జరుగుతున్న విద్యుత్‌కు వర్తించే టాన్స్‌మిషన్ చార్జీలకు దీర్ఘకాలిక యాక్సెస్ (ఎల్టిఎ) సామర్థ్యం 1750 మెగావాట్లు (మె.వా) ఉండేది. 2022-23 ప్రథమార్థంలో ఈ సామర్థ్యానికి ఎ.పి డిస్కంలు నెలకు దాదాపు రూ. 87 కోట్ల చొప్పున ఐఎస్టిఎస్ చార్జీలను చెల్లిస్తూ వచ్చాయి. పశ్చిమ ప్రాంతంలోని రారుగఢ్ నుండి దక్షిణ ప్రాంతంలోని పుగులూరు వరకు పిజిసిఐఎల్ కొత్తగా నెలకొల్పిన 800 కెవి హెచ్‌విడిసి లైన్ గత సెప్టెంబరు నుంచి వాణిజ్యపరంగా పని చేస్తున్నది. ఈ కొత్త హెచ్‌విడిసి లైన్ సామర్థ్యం వినియోగంతో నిమిత్తం లేకుండా చార్జీలను ఆ ప్రాంత రాష్ట్రాల డిస్కంలపై మోపుతూ సిఇఆర్సి ఇచ్చిన ఉత్తర్వులతో నెలకు రూ.15 కోట్ల అదనపు భారం ఎ.పి డిస్కంలపై పడింది. గత అక్టోబరు 15 నుండి అమలులోకి వచ్చే విధంగా సిఇఆర్సి అంతర్ రాష్ట్ర ప్రసార వ్యవస్థకు కనెక్టివిటీ అండ్ జనరల్ నెట్‌వర్క్ యాక్సిస్ రెగ్యులేషన్లను జారీ చేసింది. దీని ప్రకారం ఐఎస్టిఎస్ చార్జీల వర్తింపు ఎల్టిఎ నుండి జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ)కు మారింది. గత మూడేళ్లలో మార్కెట్లో స్వల్పకాలిక కొనుగోళ్లను కూడా చేర్చి పీక్ డిమాండ్ ఆధారంగా ఐఎస్టిఎస్ చార్జీలు వర్తించే సామర్థ్యాన్ని సిఇఆర్సి తాజా ఉత్తర్వు ప్రకారం లెక్కగడుతున్నారు. అంటే, వినియోగించని ప్రసార సామర్థ్యాన్ని కూడా వినియోగించినట్లుగా పరిగణించి డీమ్డ్ జిఎన్ఎ సామర్థ్యాన్ని లెక్కగడుతున్నారు. దీంతో ఎ.పి డిస్కంలకు 1750 మె.వా గా ఉన్న ఎల్టిఎ సామర్థ్యం 4516 మె.వా డీమ్డ్ జిఎన్ఎ సామర్థ్యంగా పిజిసిఐఎల్ లెక్కగట్టి అధిక చార్జీలను వసూలు చేస్తున్నది. ఎ.పి డిస్కంలు ఈ విధంగా చెల్లించాల్సిన ఐఎస్టిఎస్ చార్జీలు నెలకు రూ.130 కోట్లకు పెరిగాయి. మూడు ఎ.పి డిస్కంలు 2022-23లో రూ.1288.26 కోట్ల మేరకు ఐఎస్టిఎస్ చార్జీలను పిజిసిఐఎల్‌కు చెల్లిస్తుండగా, 2023-24లో ఇవి రూ.1698.54 కోట్లకు పెరగనున్నట్లు అంచనా చూపాయి. ఈ పెరుగుదల 31.84 శాతం. అయితే, జిఎన్ఎ రెగ్యులేషన్లు అమలు లోకి రాక ముందు ఎ.పి డిస్కంలు నెలకు చెల్లించిన రూ.87 కోట్లతో పోల్చితే, జిఎన్ఎ రెగ్యులేషన్ల కింద నెలకు చెల్లించాల్సిన మొత్తం రూ.130 కోట్లు. పెరుగుదల శాతం 49.42. అంటే, ఇష్టారాజ్యంగా చేస్తున్న మార్పుల వల్ల ఒక్క సంవత్సరంలోనే ఐఎస్టిఎస్ చార్జీల భారం ఇంత అధికంగా ఎ.పి డిస్కంలపై పెరిగింది. ఈ అదనపు భారాలు డిస్కంల వినియోగదారులపై చార్జీల రూపంలో పడుతున్నాయి. వాస్తవానికి ప్రస్తుతమున్న కేంద్ర విద్యుత్ స్టేషన్ల నుండి ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా కేటాయించిన 6.4 మె.వా తప్ప, కొత్తగా ఐఎస్టిఎస్ సామర్థ్యం పెరగలేదు. సల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లు వాటి స్వభావం రీత్యా తాత్కాలికమైనవి. ఆ మేరకు విద్యుత్ ప్రసారం చేయడానికి పిజిసిఐఎల్ ప్రసార సామర్థ్యాన్ని చేర్చలేదు. అందువల్ల గత మూడేళ్లలో డిస్కంలు చేసిన స్వల్పకాలిక కొనుగోళ్లను బట్టి ఐఎస్టిఎస్ చార్జీలు వర్తించే సామర్థ్యాన్ని లెక్కగట్టటం నిర్హేతుకం. ఎల్టిఎ విధానానికి విరుద్ధం. పైగా 2023-24 సంవత్సరానికి ఎ.పి డిస్కంలు మార్కెట్ కొనుగోళ్లు చేయాల్సిన అవసరం ఏమీ చూపలేదు. డిస్కంలు మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితికి కేటాయించిన మేరకు బొగ్గు, సహజ వాయువు వంటి ఇంధనాలను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణం. డిస్కంలపై మోపుతున్న ఆర్‌పిపిఓ కొనుగోళ్లు మరో కారణం. అవసరంలేని ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచి అవసరం లేని రాష్ట్రాల డిస్కంలపై ఐఎస్టిఎస్ చార్జీలను మోపటం ప్రశ్నార్థకం. మార్కెట్‌లో డిస్కంలు కొనుగోలు చేసిన మేరకే ఐఎస్టిఎస్ చార్జీలను నిర్ణయించటం న్యాయం. అది కూడా, డిస్కంలు కాంట్రాక్టు చేసిన సామర్థ్యాన్ని సంబంధిత స్టేషన్ల నుండి విద్యుత్ ఉత్పత్తి, సరఫరా జరగక వాడుకోకపోతే, ఆ సామర్థ్యానికి చెల్లిస్తున్న చార్జీల నుంచి స్వల్పకాలిక కొనుగోళ్ల సామర్థ్యానికి చార్జీలను సర్దుబాటు చేయాలి. డీమ్డ్ జిఎన్ఎ రెగ్యులేషన్ల అన్యాయాన్ని ప్రశ్నిస్తూ దక్షిణాది రాష్ట్రాల డిస్కంల తరఫున దాఖలు చేసిన పిటిషన్‌ను సిఇఆర్సి నిర్హేతుకంగా తోసిపుచ్చింది. నియంత్రణ ప్రక్రియ అన్యాయంగా భారాలు మోపే మొక్కుబడి ప్రక్రియగా తయారయ్యింది. పిజిసిఐఎల్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను దేశవ్యాప్తంగా వినియోగించుకోవచ్చు గనుక, అదనంగా చేర్చిన లైన్‌ను జాతీయ స్థాయిలో చార్జీలు వర్తించే విధంగా పరిగణించాలన్న దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థనను కూడా సిఇఆర్సి పట్టించుకోలేదు. దానిపై అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎపిటిఇఎల్)లో దాఖలు చేసిన అప్పీల్ పెండింగ్‌లో ఉంది. అవసరంతో నిమిత్తం లేకుండా విచక్షణారహితంగా ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాన్ని పిజిసిఐఎల్ పెంచకూడదు. రాష్ట్రాల డిస్కంలు కాంట్రాక్టు చేయని ట్రాన్స్‌మిషన్ సామర్థ్యానికి పిజిసిఐఎల్ చార్జీలను వసూలు చేయరాదు. అవసరంతో పొంతన లేకుండా ప్రసార సామర్థ్యాన్ని అధికంగా చేరిస్తే, అదనపు సామర్థ్యం నిరుపయోగంగా ఉండి, రాష్ట్రాలపై భారాలు పెరుగుతున్నాయని దేశంలో విద్యుత్ నియంత్రణ కమిషన్ల ప్రతినిధులతో ఏర్పాటైన ఫోరమ్ ఫర్ రెగ్యులేటర్స్ (ఎఫ్.ఒ.ఆర్) తన నివేదికలో తప్పుపట్టింది. ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం ఏర్పాటు ప్రణాళికాబద్ధంగా ఉండాలని పేర్కొంది. ఎఫ్.ఒ.ఆర్ లో భాగస్వామి అయిన సిఇఆర్సి వీటిని పట్టించుకోలేదు. పిజిసిఐఎల్ అనవసర సామర్థ్యాన్ని చేర్చటాన్ని కూడా ప్రశ్నించలేదు.

# 'హిందూ ఆర్థిక వృద్ధి రేటు' - అప్పుడు, ఇప్పుడు




గతంలో ఉండిన" హిందూ రేటు వృద్ధి" అనేది దీర్ఘకాలం పాటు కొనసాగగలిగింది. కాని ఇప్పుడు అదే ''హిందూ రేటు వృద్ధి'' అలా దీర్ఘకాలంపాటు కొనసాగగలిగే అవకాశాలు లేవు. ఇప్పుడు డిమాండ్‌కు కొరత ఉన్న కారణంగా వృద్ధిరేటు తగ్గుతోంది. ఈ పరిస్థితి మారి డిమాండ్ కొరత తగ్గాలంటే ప్రభుత్వ జోక్యానికి అవకాశం లేదు (నయా ఉదారవాద విధానాల కారణంగా). అందుచేత ఇంక ప్రపంచవ్యాప్తంగా వృద్ధి రేటు పెరిగి ఆ ప్రేరణతో మన దేశంలోనూ కొంత కదలిక రావడం ఒక్కటే మనకు మిగిలిన అవకాశం. కాని ప్రపంచవ్యాప్తంగా వృద్ధిరేటు పడిపోతోంది. దాని వలన అంతకంతకూ మరింత ఎక్కువగా స్థాపక సామర్థ్యం వినియోగంలోకి రాకుండా నిరుపయోగం అయిపోతోంది. అందువలన మరింత తక్కువగా అదనపు పెట్టుబడులు వస్తాయి. దానివలన వృద్ధిరేటు ఇప్పుడున్నదానికన్నా ఇంకా తక్కువకి పడిపోతుంది. అందుచేత ఇప్పుడున్న వృద్ధిరేటును ఈ స్థాయిలోనైనా కొనసాగించడం సాధ్యం కాదు. దాని ఫలితంగా ప్రస్తుత అసమానతలు మరింతగా పెరిగిపోతాయి. శ్రామిక ప్రజల పరిస్థితి మరింత దిగజారుతుంది. నయా ఉదారవాద విధానాలు అమలు జరగకముందు కాలంలో, అంటే, ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ ఉన్న కాలంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రతీ ఏడూ 4 శాతం లేదా అంతకన్నా తక్కువగా వృద్ధి నమోదు చేస్తూ వచ్చింది. వలస పాలన కాలంలోనైతే ఎటువంటి వృద్ధీ నమోదు కాలేదు. దానితో పోల్చినప్పుడు ఈ 4 శాతం వృద్ధి అనేది మెరుగు. కాని అది అంత చెప్పుకోదగ్గ వృద్ధి రేటు అని అనలేము. ఇలా ఒక దీర్ఘకాలం పాటు తక్కువ మోతాదులో నిలకడగా అభివృద్ధి కొనసాగడాన్ని "హిందూ వృద్ధిరేటు" అని చాలామంది ఆర్థికవేత్తలు వెటకారంగా అనేవారు (బహుశా అంత తక్కువ వృద్ధిరేటు కొనసాగితే సామాజిక మార్పు జరగడానికి అనంత కాలం పడుతుంది అన్న అర్థంలో ఆ విధంగా అనివుండొచ్చు). ప్రభుత్వ నియంత్రణ నుండి మారి నయా ఉదారవాద విధానాలు అమలు మొదలయ్యాక, జిడిపి వృద్ధి రేటులో వేగం పెరిగింది. ఇది 1980 దశకంలో మొదలై కొంతకాలం కొనసాగింది. ఆ తర్వాత మళ్ళీ జిడిపి వృద్ధిరేటు వేగం తగ్గిపోవడం మొదలైంది. బహుశా అందుకేనేమో ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ మళ్ళీ "హిందూ వృద్ధిరేటు" దశ లోకి జారిపోతున్నాం అని గుర్తు చేశారు. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందే మన ఆర్థిక వృద్ధిరేటు వేగం తగ్గడం మొదలైంది అన్నది తిరుగులేని వాస్తవం. కరోనా కాలంలో ఉత్పత్తి స్థాయి అమాంతం పడిపోయింది. ఆ తర్వాత మళ్ళీ కోలుకుంటున్న తీరు బలహీనంగా ఉంది. ఇదంతా చూసినప్పుడు మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధి వేగం మళ్ళీ తగ్గుముఖం పడుతోంది అన్న నిర్ధారణకు రావడం సహజం. ఐతే గతకాలంలో (అంటే ప్రభుత్వ నియంత్రణలో దేశ ఆర్థిక వ్యవస్థ నడిచిన కాలంలో) కనపడిన వృద్ధిరేటుకు, ఇప్పటి వృద్ధిరేటుకు-ఈ రెండూ తక్కువగానే నమోదు అయినప్పటికీ- మౌలికంగా ఒక తేడా ఉంది. ఆ విషయాన్ని చర్చిద్దాం. ఈ తేడాను అర్థం చేసుకోవాలంటే ముందు "డిమాండుకు అనుగుణంగా సరుకులు అందించలేకపోయిన వ్యవస్థ"కి (సప్లై కన్‌స్ట్రైన్డ్ సిస్టమ్), ''జరిగిన ఉత్పత్తికి తగినట్టుగా సరుకులు కొనగలిగిన పరిస్థితి లేని వ్యవస్థ"కి (డిమాండ్ కన్‌స్ట్రైన్డ్ సిస్టమ్) మధ్య తేడాను గుర్తించగలగాలి. జరిగిన ఉత్పత్తికి తగినట్టు సరుకులు కొనలేని పరిస్థితి ఉంటే అప్పుడు ఆర్థిక వ్యవస్థలో స్థూల ఉత్పత్తి ఎంత ఉండాలనేది ఆ వ్యవస్థలో ఉన్న స్థూల డిమాండ్ నిర్ణయిస్తుంది. అదే మాదిరిగా, ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు కూడా ఆ వ్యవస్థలోని స్థూల డిమాండ్ వృద్ధిరేటు మీద ఆధారపడి వుంటుంది. అంతే తప్ప ఆర్థిక వ్యవస్థలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తి స్థాయి మేరకు ఉపయోగించడం జరిగిందా, లేదా అన్న అంశం మీద కాని, పూర్తిస్థాయిలో ఉద్యోగులను పనిలో పెట్టుకోగలిగామా లేదా అన్న అంశం మీద కాని, తగినంత విదేశీ మారక ద్రవ్యం అందుబాటులో ఉందా లేదా అన్న అంశం మీద కాని, ఆహారధాన్యాలు తగినంత మేరకు అందుబాటులో ఉన్నాయా, లేవా అన్న అంశం మీద కాని ఆధారపడి వుండదు. అదే సప్లై కన్‌స్ట్రైన్డ్ సిస్టమ్‌లోనైతే ఎంత మేరకు ఉత్పత్తి చేయగలం అనేది వ్యవస్థలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలిగామా లేదా అన్న అంశం మీద, ఆ విధంగా వినియోగించుకోడానికి తోడ్పడే ఇతర అంశాలమీద ఆధారపడి వుంటుంది. ఎంత మేరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని వినియోగించుకోగలిగాం అన్నదానిని బట్టి ఆర్థిక వృద్ధిరేటు ఆధారపడివుంటుంది. సాంప్రదాయంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఎప్పుడూ డిమాండ్ కు కొరత ఉన్న (డిమాండ్ కన్‌స్ట్రైన్డ్) వ్యవస్థ గానే ఉంటుంది. అదే సాంప్రదాయంగా సోషలిస్టు వ్యవస్థ ఎప్పుడూ సరఫరా కొరత ఉన్న ( సప్లై కన్‌స్ట్రైన్డ్) వ్యవస్థగానే ఉంటుంది. ఈ విషయాన్ని పోలెండ్‌కు చెందిన మార్క్సిస్టు ఆర్థికవేత్త మైకెల్ కాలెక్కీ చాలా కాలం క్రితమే చెప్పాడు. ఉత్పత్తి స్థాపక సామర్థ్యం అంతా వినియోగించబడకుండా కొంత మేరకు మూలపడిఉండడం, అదే సమయంలో కొంత నిరుద్యోగం ఉండడం, విదేశీ మారకద్రవ్యం కావలసినంత అందుబాటులో ఉండడం, ఆహారధాన్యాలు అందుబాటులో ఉండడం (జనాభాలో కొందరు ఒకవైపు ఆకలితో మాడుతున్నా) - ఈ లక్షణాలన్నీ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఏకకాలంలో కొనసాగుతాయి. అదే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో అటువంటి లక్షణాలు కనపడవు. అందువలన వనరులు వృధాగా పడివుండడం అనేది సోషలిస్టు వ్యవస్థలో ఉండదు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి కొనసాగింది. ఐతే అది ఒక ప్రణాళికా విధానపు చట్రానికి లోబడి జరిగింది. ప్రణాళికా విధానం అంటేనే డిమాండ్ కు కొరత ఉండదు అని అర్థం. అందుచేత ఆ కాలంలో ప్రభుత్వ నియంత్రణలో కొనసాగిన పెట్టుబడిదారీ ఆర్థిక విధానం సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానం కాదు. స్థాపక సామర్థ్యం మేరకు ఉత్పత్తి జరగడంలో ఎక్కడైనా వెనుకపట్టు పడితే, వెంటనే డిమాండ్ ను పెంచడానికి వీలుగా ప్రభుత్వ వ్యయం పెంచడం చేసేవారు. అందుకోసం అవసరం అయితే ద్రవ్యలోటు పెంచేవారు. ఆ రోజుల్లో ద్రవ్యలోటు మీద ఎటువంటి నియంత్రణలూ ఏ అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుంచీ ఉండేది కాదు. ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్నందున, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు బలవంతంగా తమ ఆదేశాలను అమలు చేసేవిధంగా ఒత్తిడి చేయగలిగే పరిస్థితి ఉండేది కాదు. ఆ కాలంలో వృద్ధిరేటు మీద ప్రతికూల ప్రభావం సప్లై వైపు నుండే ఉండేది. అంటే డిమాండ్ మేరకు సరుకులను సరఫరా చేయగలిగిన పరిస్థితి ఉండేది కాదు. ఉదాహరణకు: ఆహారధాన్యాల సరఫరాకు ఎప్పుడూ కొరత ఉండేది. దేశం ఆ విషయంలో అప్పటికి స్వయం సమృద్ధి సాధించలేదు. దానికి తోడు విదేశీ మారక ద్రవ్యం కొరత కూడా ఉండడం వలన అవసరమైన మేరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా సాధ్యం అయ్యేది కాదు. ఆహారధాన్యాలకు కొరత ఉన్నందువలన ఎప్పుడూ వాటి ధరలు పెరుగుతూ నిత్యం ఎంతో కొంత ద్రవ్యోల్బణం ఉంటూవచ్చింది. కాని ఆ కాలంలో ఎప్పుడూ స్థాపక సామర్థ్యం మేరకు ఉత్పత్తి జరగకపోవడం అనే ధోరణి ఉండేది కాదు. నయా ఉదారవాద విధానాలు అమలు మొదలయ్యాక పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. స్థాపక ఉత్పత్తి సామర్థ్యంలో కొంత భాగం వినియోగంలోకి రాకుండా ఉండిపోవడం ఈ దశలో నిరంతరం కొనసాగుతోంది. దానిని వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వం ఏ విధంగానూ జోక్యం చేసుకోలేని స్థితిలో ఉండిపోతోంది. ప్రభుత్వ వ్యయం పెంచడానికి కావలసిన అదనపు వనరులను సమీకరించాలంటే ధనవంతులపై అదనపు పన్నులైనా విధించాలి, లేకుంటే ద్రవ్యలోటును పెంచడానికైనా పూనుకోవాలి. ఈ రెండూ చేయడానికి ప్రభుత్వానికి అవకాశం లేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి విధించిన షరతులు అలాంటివి. అందుచేత నయా ఉదారవాద కాలం అంతా మనం వినియోగంలోకి రాని ఉత్పత్తి సామర్థ్యాన్ని, భారీ నిరుద్యోగాన్ని, అమ్ముడు పోకుండా భారీ పరిమాణంలో పడివున్న ఆహార ధాన్యాలను, ఎక్కువ మొత్తంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలను చూస్తున్నాం (విదేశీ ద్రవ్య పెట్టుబడులు స్పెక్యులేషన్ మార్కెట్ లోకి ఎక్కువ మోతాదులో వచ్చి పడుతూ వుండడం దీనికి కారణం). నయా ఉదారవాద కాలంలో ఎక్కువ వనరులు వినియోగంలోకి రాకుండా వృధా అయిపోతూ వుండడం మనకు నిత్యం కనిపించే ఒక ధోరణి. ఇది పూర్తిగా హేతువిరుద్ధం. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన కాలంలో సప్లరు వైపు లోటు కారణంగా ఇబ్బందులు వచ్చేవే తప్ప వనరులు వృధా అయిపోవడం అనేది ఉండేది కాదు. అంతే కాదు. తలసరి ఆహారధాన్యాల వినియోగం డిమాండ్ పెరుగుదల రెండు అంశాలమీద ఆధారపడి వుంటుంది. మొదటిది: తలసరి జిడిపి వృద్ధిరేటు మీద. రెండవది ఆదాయాలు ఆ యా తరగతుల నడుమ ఏ విధంగా పంపిణీ అవుతున్నాయి అన్న అంశం మీద. ఆదాయాల్లో అసమానతలు బాగా పెరిగిపోతే ఆహారధాన్యాల వినియోగం కొసం ఏర్పడే డిమాండ్ తగ్గిపోతుంది. ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలకు, నయా ఉదారవాద కాలంలో ఉత్పత్తి అవుతున్న ఆహారధాన్యాలకు పరిమాణంలో పెద్ద మార్పు లేదు. నిజానికి అప్పటికన్నా కొంత పరిమాణం తగ్గిందనే చెప్పాలి. కాని ఆ కాలంలో ఆహారధాన్యాల కొరత ఉండేది. ఇప్పుడు ఆహార ధాన్యాల నిల్వలు పేరుకుపోతున్నాయి. అంటే ఆహారధాన్యాల డిమాండ్ లో పెరుగుదల అనేది అప్పటితో పోల్చితే ఇప్పుడు తగ్గిపోయిందన్నమాట. మరి ఇంకోవైపు చూస్తే తలసరి జిడిపి మాత్రం పెరిగినట్టు కనిపిస్తోంది. ఈ విధంగా తలసరి జిడిపి పెరిగినా, ఆహారధాన్యాలకు డిమాండ్‌మాత్రం తగ్గిపోతోందంటే దానర్థం ఆదాయాల పంపిణీలో అసమానతలు బాగా పెరిగిపోయాయన్నమాట. ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరిగిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో దేశంలోని ఒక్క శాతంగా ఉన్న అత్యంత సంపన్నుల వాటా జాతీయ సంపదలో క్రమంగా తగ్గిపోతూ, 1982 నాటికి 6 శాతానికి చేరుకుంది. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చాక మళ్ళీ వారి వాటా పెరగసాగింది. 2014-15 నాటికి వారి వాటా 22 శాతానికి పెరిగింది. గత శతాబ్ద కాలంలో ఇంత ఎక్కువ ఎన్నడూ లేదు. గతంలో ఉన్న "హిందూ రేటు వృద్ధి" మళ్ళీ ఇప్పుడు కనిపించవచ్చు. కాని గతంలో అసమానతలు పెరగలేదు. మరి ఇప్పుడు మాత్రం అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇదీ తేడా. గతంలో ఉండిన" హిందూ రేటు వృద్ధి" అనేది దీర్ఘకాలం పాటు కొనసాగగలిగింది. కాని ఇప్పుడు అదే "హిందూ రేటు వృద్ధి" అలా దీర్ఘకాలంపాటు కొనసాగగలిగే అవకాశాలు లేవు. ఇప్పుడు డిమాండ్‌కు కొరత ఉన్న కారణంగా వృద్ధిరేటు తగ్గుతోంది. ఈ పరిస్థితి మారి డిమాండ్ కొరత తగ్గాలంటే ప్రభుత్వ జోక్యానికి అవకాశం లేదు (నయా ఉదారవాద విధానాల కారణంగా). అందుచేత ఇంక ప్రపంచవ్యాప్తంగా వృద్ధి రేటు పెరిగి ఆ ప్రేరణతో మన దేశంలోనూ కొంత కదలిక రావడం ఒక్కటే మనకు మిగిలిన అవకాశం. కాని ప్రపంచవ్యాప్తంగా వృద్ధిరేటు పడిపోతోంది. దాని వలన అంతకంతకూ మరింత ఎక్కువగా స్థాపక సామర్థ్యం వినియోగంలోకి రాకుండా నిరుపయోగం అయిపోతోంది. అందువలన మరింత తక్కువగా అదనపు పెట్టుబడులు వస్తాయి. దానివలన వృద్ధిరేటు ఇప్పుడున్నదానికన్నా ఇంకా తక్కువకి పడిపోతుంది. అందుచేత ఇప్పుడున్న వృద్ధిరేటును ఈ స్థాయిలోనైనా కొనసాగించడం సాధ్యం కాదు. దాని ఫలితంగా ప్రస్తుత అసమానతలు మరింతగా పెరిగిపోతాయి. శ్రామిక ప్రజల పరిస్థితి మరింత దిగజారుతుంది. రఘురాం రాజన్ వృద్ధిరేటు పడిపోతోందని ఎక్కువ ఆందోళన పడుతున్నారు. మళ్ళీ పాతకాలం నాటి వృద్ధిరేటు స్థాయికి చేరుతుందని దిగులు పడుతున్నారు. కాని అప్పటికన్నా ఇప్పుడు శ్రామిక ప్రజల స్థితి మరింత హీనంగా దిగజారుతుంది. మనం ఆందోళన చెందవలసినది దీని గురించే.

## పాత శివాలయం దేవస్థానంలో ఉగాది పర్వదినం రోజున స్వామి వారికి ప్రత్యేక పూజలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, పాత శివాలయం, వన్ టౌన్ 22-03-2023న శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ప్రారంభం, యుగాది పర్వదినము సందర్భముగా ఉ.04.00 గ.లకు సుప్రభాత సేవ అనంతరం శ్రీ అమ్మవారికి మరియు ఉపాలయముల యందలి దేవతామూర్తులకు "స్నపనాభిషేకం", అనంతరం అర్చన, నివేదన మరియు హారతి కార్యక్రమములు ఏకాంతముగా నిర్వహించిన అనంతరం,- ఉదయం .07.00 గం.లకు శ్రీ స్వామి వారి శ్రీ అమ్మవారి దర్శనం, ఉ.09.30 గం.లకు పంచాంగ శ్రవణం జరిగినది. శ్రీ శోభకృత్ నామ సంవత్సర, యుగాది పర్వదినము సందర్భముగా మహన్యసపుర్వక ఏకాదశ రుద్రాభిషేకం మరియు ప్రత్యేక అలంకారం ప్రత్యేక అర్చనలు, వేద ఆశీర్వచనం దేవస్థానం ఈ వో, హేమలత దేవి సమక్షంలో. ఆలయ అర్చకులు రాచకొండ సుమంత్ శర్మ, శ్రీ నాగరాజుశర్మ , శ్రీ ఫణి కుమార్ శర్మ , శ్రీ నాదెళ్ళ లక్ష్మి రాఘవేంద్ర శర్మ అధ్వర్యంలో వారి సమక్షమున జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు.

## ఉగాది వేడుకలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఉగాది పర్వదిన సందర్భంగా విజయశ్రీ సాంస్కృతిక సేవ సంస్థ వారి ఆదర్యంలో విజయవాడ3 గాంధీనగర్, కౌత పూర్ణనంద కళావేదిక నందు బొర్రంపాలెం కు చెందిన ప్రముఖ గాయకుడు సోడెం విజయ రాజ్ కుమార్ కళా తపస్వి కె. విశ్వనాధ్ గారి సంగీత సాఫల్య పుర స్కారం, కళారత్న అవార్డు అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయశ్రీ సాంస్కృతిక సేవ సంస్థ వ్యవస్థపక అధ్యక్షులు శ్రీ బండారు నరసిం హారావు, జంగారెడ్డిగూడెం కు చెందిన అంబికా హెూటల్స్ అధినేత కళాకారులు శ్రీ ఉక్కుర్తి దుర్గరావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు కృష్ణబాబు మరియు వివిధ జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

## షడ్రుచుల కలయిక ఉగాది!

### విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉగాది వేడుకలు



నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి: పొదలకూరు పట్టణానికి చెందిన విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కామాక్షి, హెచ్ఎం స్వప్న రెడ్డి. మంగళవారం తమ స్కూల్ ఆవరణలో ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలతో నింపారు. అధ్యాపకులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మహిళా అధ్యాపకులు ఉగాది పచ్చడిని తయారుచేసి అందరికి పంచిపెట్టారు. తీపి, పులుపు, ఉప్పు, చేదు, కారం, వగరు షడ్రుచుల కలయిక ఉగాది పండుగ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉగాది పండుగ విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు తెగలు భాష ఔనత్యం తెలిపేలా అచ్చ తెలుగు గీతాలు ఆలపించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ పి.కవితవేణు, అధ్యాపకులు గృహలక్ష్మి, చిన్నయ్య, సుస్మిత, రోషిణి, భవానీ, కృష్ణవేణి, మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోటి రాజేంద్ర ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



ఉలవపాడుప్రజాపాలన ప్రతినిధి: :ఉలవపాడు మండలం మన్నేటి కోట గ్రామంలో జనసేన పార్టీ తరఫున ఒక పేద కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది అడిగిన వెంటనే హార్దిక సహాయం చేసిన పొన్నగోటి రాజేంద్ర అన్నకు మా ఉలవపాడు మండల జనసేన పార్టీ తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు బాలచందర్ నాయుడు, సుమన్, ఆలూరి ప్రతాప్ గుడ్లూరు జనసేన పార్టీ నాయకుడు అన్నంగి చలపతి జన సైనికులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీలు హైకోర్టుకు హాజరై సమాధానం చెప్పాలి



ఏలూరు కలెక్టర్, ప్రజాపాలన ప్రతినిధి: అగిరిపల్లి తహసీల్దార్, ఈదర గ్రామ పంచాయతీ సెక్రటరీ లపై హై కోర్టు లో కేసు దాకలు హైకోర్టుకు హాజరై సమాధానం చెప్పాలని ఆదేశాలు జారీ ప్రభుత్వ ఆస్తులు కబ్జా,శోధ్యం చూస్తున్న అధికారులు చహైకోర్ట్ ఆర్డర్ ని సైతం లెక్క చేయని కబ్జాధారులు చ చర్యలు తీసుకొని ప్రభుత్వ అధికారులు చ వివరాల్లోకి వెళితే ఎల్లూరు జిల్లా అగిరిపల్లి మండలం ఈదర గ్రామములో 5 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన మొుగదాటి ప్రకాశం మరియు సుధాకర్ రావుఏ చిన్నబ్బాయిలు ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా ప్రక్కనే గల 4 గజాల ధారిని కూడా ఆక్రమించి ఐరన్ ఫెన్సింగ్ వేసి ఉన్నారు. ఈ విషయమై స్థానిక నివాసి అయిన తిరుపతయ్య హై కోర్ట్ ను ఆశ్రయించడంతో హై కోర్ట్ వారు రిట్ నెంబర్ 14164/2022గా స్వీకరించి 15-07-2022 తేదీన ఆదేశాల ను జారీచేస్తూ ప్రతివాదులైన ఎలూరు జిల్లా కలెక్టర్,అగిరపల్లి తహసీల్దారు, ఈదర గ్రామ సెక్రటర్లకు ఆదేశాలిస్తూ ప్రభుత్వ స్థలాని కబ్జా చేసిన మొుగదాటి ప్రకాశం మరియు సుధాకర్లపై చర్యలు తీస్కొని వారు అక్రమంగా నిర్మించిన ఐరన్ ఫెన్సింగ్ ను 3వారల్లోగా తొలగించమని హై కోర్ట్ వారు ఆదేశాలను జారీ చేసినారు. గడువు ముగిసిన గాని ఇంతవరకు అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయక పోవడంతో కబ్జాదార్లకు మరియు ప్రభుత్వ అధికారులకు మధ్య లక్షల రూపాయలు చేతులు మారాయి అని స్థానిక ప్రజలు మాట్లాడుకోవడం విశేషం. హై కోర్టు నోటీసు అందిన పిదప అగిరిపల్లి తహసీల్దారు కబ్జా దారులకు నోటీసు ఇచ్చిన మరుసటి రోజే కబ్జాకి గురైన కాళీ స్థలంలోనే మరుసటి రోజు రేఖుల షెడ్డు ను నిర్మించడం చూసి స్థానికులు అర్చర్యానికి గురికావడం తమ వంతయినది. ఒక ప్రక్క గౌరవ హైకోర్ట్ వారు ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురి కాకుండా చూడమంటే, అధికారులు మాత్రం కబ్జాధారులతో కుమక్కయి అందినకాడికి ప్రభుత్వ ఆస్తులును కబ్జాదారుల పాలు చేస్తున్నారన్నారు. సంబంధిత పంచాయతీ రెవిన్యూ అధికారులు హై కోర్టు ఆర్డర్ ప్రకారము గడువు ముగిసిన తరవాత కూడా ఆర్డర్ ను అమలు చేయకపోవడంతో పిటిషనర్ హైకోర్టు లో కాంటెంప్ట్ అఫ్ కోర్టు కింద తగు చేర్యాల నిమింతం,ఏలూరు జిల్లా కలెక్టర్, అగిరిపల్లి తహసీల్దార్, ఈదర గ్రామ పంచాయతీ ల సెక్రటరీ పై కోర్టు ఆర్డర్ ఉలంగణ కింద కేసు దాకాలు చేయడం జరిగినది. పిటిషనర్ తరపు న్యాయవాది అశోక్ కుమార్ ది.17/3/2023 శుక్రవారం వాదనల అనంతరం ప్రతివాదులను కోర్టుకు హాజరై సమాధానం దాఖలు చేయాలని నాలుగు వారాలకు వాయిదా వేయడం జరిగింది. ఒకపక్క సుప్రీమ్ కోర్టు, హై కోర్టు వారు ప్రభుత్వ ఆస్తులను రక్షించమని తీర్పులు ఇస్తుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆస్తులని రక్షించకపోగా కబ్జా దారులకు దారాధతం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన :188 ని కూడా అధికారులు అమలు చెయ్యట్లేదు అని సుప్రీం కోర్టు, హై కోర్టు ఆర్డర్లును సైతం అధికారులు అమలు చేయడం లేదని, న్యాయవాది అశోక్ కుమార్ వ్యాక్యానించారు.

# తుమ్మలచెరువు గ్రామంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

### రాష్ట్రాన్ని కాపాడుకుందాం రండి-మాజీ ఎమ్మెల్యే కందుల నారాయరెడ్డి



ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ పార్టీ అరాచకం నుండి, దౌర్జన్యాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మార్కా పురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు పిలుపునిచ్చారు. తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారి సమక్షంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయనకు గ్రామ శివారులో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పశ్చిమ ప్రాంతంలో పేరు పొందిన ఈద్గాలో ఉన్న కాసిం స్వామిని దర్శించుకుని గ్రామంలోని పురవీధులలో తెలుగు తమ్ముళ్లు డీజే ల వద్ద డాన్సులతో, డప్పులతో పూల వర్షం కురిపించుకుంటూ భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గ్రామ నడిబొడ్డులో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు , రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానాముస్తాక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సంయుక్త గా మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నుండి అరాచనా పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరిపై ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గ ప్రజలు సంతోషంగా లేరని అందరి భవిష్యత్తు అంధకారంగా మారిందని వారన్నారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం సాధించడంతో వైఎస్ఆర్సిపి పార్టీ వారు జీర్ణించుకోలేకపోయారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ పార్టీని గద్దె దించేందుకు కంకణం కట్టుకున్నట్లు తేటతెల్లమైందన్నారు. బ్రిటిష్ కాలం నాటి జీవోలను రద్దు చేయాలని దేవాలయం లాంటి అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు కోరగా అందుకు భిన్నంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు దౌర్జన్యం చేయడం వారి పతనానికి నాంది పలుకుతుందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడం తో ప్రజలందరూ తెలుగుదేశానికి తిరిగి పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని ఎడారిగా తయారుచేసి అప్పుల ఊబిలోకి దించారన్నారు. ప్రజలకు ఆశాజ్యోతి అయినా అమరావతి రాజధాని ని నీరు కార్చారన్నారు. పోలవరానికి ఎలాంటి పురోగతి లభించలేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలందరూ పెంచిన కరెంటు చార్జీలు, బస్ చార్జీలు, నిత్యవసర వస్తువులు ధరలు, ఇసుక,సిమెంట్, ఇనుము,వంటగ్యాస్ పెరిగిన ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజల సమిష్టిగా వైఎస్ఆర్ పార్టీకి చరమగీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు,క్లస్టర్ ఇన్చార్జిలు కుందూరు కాశిరెడ్డి,సా దం వీరయ్య, మార్కాపురం టౌన్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ఎస్ కె మౌలాలి, టిడిపి జిల్లా నాయకుడు తాళ్లపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఎస్.కె గఫర్ ఖాన్, జి నరసింహులు, ఈర్ల వెంకటయ్య, కే నరసింహా రావు, జి సుబ్బయ్య,పెనల వెంకటేశ్వర్లు,ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, కుందూరు పెద్ద సత్యనారాయణ రెడ్డి, ఈదర శ్రీనివాసరెడ్డి, తుమ్మలచెరువు బూత్ కమిటీ సభ్యులు ఎస్కే కాసిం వలీలు, మాజీ మండల సయ్యద్ కమల్ సాహెబ్.డి,మస్తానయ్య, మరియు తుమ్మలచెరువు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్వరాల పై అపోహలు వద్దు!

### అవగాహన.. అప్రమత్తత అవసరం

### మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు



నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: జ్వరాల పట్ల ప్రజలు ఎటువంటి ఆందోళన, అపోవహలు వద్దని అవగాహనతో వ్యవహరించి అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి యేలూరి వెంకట లక్ష్మణరావు అన్నారు. నల్లజర్ల మండలం పోతవరంలో గురువారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాక్షేత్ర స్థాయిలో పర్యటించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వైద్య ఉద్యోగులు నిరంతరాయంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. పోతవరంలో ఫీవర్ సర్వే, డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలను సబ్ యూనిట్ అధికారి పర్యవేక్షణలోని ప్రత్యేక బృందం పరిశీలన చేస్తూ, దోమలద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలతో మమేకమై అవగాహన కార్యమాలను నిర్వహించారు. దోమలు పుట్టకుండా ప్రజలు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేస్తూ, పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బాలు, టైర్లు,కొబ్బరి బొండాలు, పనికిరాని చెత్తా చెదారాలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన వైద్య ఉద్యోగుల బృందం ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యకర్తలు పి.ధనలక్ష్మి, దుర్గా దేవి ఆరోగ్య సహాయకులు డి.వసంత్ ఆనంద్, ఎం.ఎల్.హెచ్.పి లు సిరిల్ ,సంకీర్తన ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు ఎర్రబెల్లి గ్రామంలో కాకర్ల సురేష్ పర్యటన...



ఉదయగిరి :ప్రజాపాలన ప్రతినిధి: కొండాపురం మండలం తూర్పు ఎర్రబెల్లి గ్రామంలో శ్రీ కాకర్ల సురేష్ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బైక్ యాక్సిడెంట్లో కాలు పోగొట్టుకున్నటువంటి ఇనుగంటి మోహన్ కి 15 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని ఇనుగంటి మోహన్ పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో మతిస్థిమితంతో బాధపడుతున్నటువంటి చేబ్రోలు రత్నమ్మను పరామర్శించి,కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని 10వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం గా అందించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ గారి వెంట మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కొండలరావు, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ బాలకృష్ణ, అంబటి సురేంద్ర, దాసరి అశోక్, తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## "సేవ్ జర్నలిజం డే"విజయవంతం

### గుంటూరు నగరంలో భారీ నిరసన ప్రదర్శన పాల్గొన్న జర్నలిస్టు మిత్రులు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: నగరంలో సేవ్ జర్నలిజం డే నిరసన ప్రదర్శనలో జిల్లాలోని జర్నలిస్టు పాల్గొని విజయవంతం చేశారు. నగరంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి , కొత్తపేటలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరి కంబాన్ని ముద్దాడిన అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆయన సహచరులైన రాజగురు సుఖదేవ్ ఆత్మబలిదానం చేసిన మార్చి 23న వారి పోరాట స్ఫూర్తితో సేవ్ జర్నలిజం డే పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. పత్రికా రంగ అస్తిత్వాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడుకోవటం కోసం జర్నలిస్టులు ఉద్యమాలు చేపట్టవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, లోకల్ కేబుల్ సిటీ కేబుల్, రన్నింగ్ కేబుల్ లాంటి సంస్థలో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత్రికులపై జరుగుతున్న దాడులను అరికట్టి, వృత్తి భద్రత హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మీరా, కార్యదర్శి టి నాగిరెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పి భక్తవత్సలరావు, ఏ కె మోహన్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, ఐ జే యూ సభ్యులు ఏ.గిరిధర్ కుమార్, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మ రాజు చలపతిరావు, జిల్లా కమిటీ నాయకులు కే రాంబాబు, ఎస్ నాగరాజు, పి శ్రీనివాసరావు షరీఫ్ ,చోప్పర సుధాకర్, మురళి, ఎస్ రాజా సాహెబ్, కె కోటి రత్నం, పరస్యం నాయక్, అభిరామ్ రెడ్డి, వి ఎల్ నరసింహారావు, కరీం, గౌస్ బాషా, కార్తీక్, మొగలయ్య, సుజి బాబు, సుభాని, పాములు, శ్రీనివాసరావు అప్పారావు, తోపాటు పొన్నూరు ,తెనాలి, మంగళగిరి ,పత్తిపాడు, తాడికొండ ,గుంటూరు నియోజకవర్గం నుండి పలువురు జర్నలిస్టులు పాల్గొని సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పురపాలక ఉపాధ్యాయులకు బదలీలు, ప్రమోషన్‌లు పాతవిధానమునే కొనసాగించండి: ఎపిటిఎఫ్



గుంటూరు:పురపాలక ఉపాధ్యాయులు మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలు అన్నీ కలిపి యూనిట్ గా కాకుండ, బదలీలు,ప్రమోషన్ లో పాత విధానాన్ని కొనసాగించాలనీ ఎపిటిఎఫ్ (1938) కోరుకుంటుందనీ జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావుఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఒక జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు ఒక యూనిట్ మున్సిపల్ కార్పొరేషన్లు ఒక యూనిట్, గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ విశాఖపట్నంకు విడి విడిగానే రూల్స్ ఉన్నాయనీ ,బదలీలు,ప్రమోషన్ లు ఆయా పరిధిలోనే జరుగుతున్నట్లు ,అదే విదంగా ఉంచినచో ,ఉపాధ్యాయులకు ప్రయోజకరమనీ మేకల సుబ్బారావు తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కట్టెబోయిన నరసింహారావు గుంటూరు నగర కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ మరియు పురపాలక ఉపాధ్యాయులనకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అంటూ జిల్లా యూనిట్ గా బదలీలు,ప్రమోషన్ లు జరపడం అంటే, విధ్యాశాఖ స్దానిన సంస్దల అధికారాలను హారించడమేననీ,ఇది న్యాయ శాఖ పరిధిలో కూడ నిలవదనీ, ఈ విధానాన్ని 90 శాతం మున్సిపల్ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నానీ నరసింహారావు గారు అన్నారు. అదే విధంగా ,పురపాలక ఉపాధ్యాయులకు EL S Encashment, APGLI చెల్లింపులు, కరువు భత్యం,పి.ఆర్. సి.అరియర్స్ ను వెంటనే చెల్లించాలనీ గుంటూరు నగర శాఖ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి శ్రీ సాయి మల్లికార్జున రావు జోజప్ప లుకోరారు.

## తెదేపా బలోపేతానికి కృషి చేయాలి



భీమవరం, మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు గురువారం పార్టీ నాయకులతో కలిసి జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మిని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజును రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందని పార్టీ పదవుల్లో ఉన్న వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేంతవరకు కష్టించి పనిచేయాలన్నారు. పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా ఎన్నో ఒడిదులుకులు చూసానని 4 వార్డ్ అధ్యక్షునిగా పనిచేస్తున్న నాకు పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన తోట సీతారామ లక్ష్మికి, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు చల్లబోయిన గోవింద్, మద్దుల రాము, కొండ్రు శ్రీనివాస్, పచ్చమట్ల సూర్యనారాయణ రాజు, లంకి చిన్ని, సతివాడ హరిబాబు, ఐఏఎస్ యాదవ్, గూడూరి సుబ్బారావు, తిప్పా బాలముత్యం, విన్నకోట వినాయక్, భూపతిరాజు బుచ్చిరాజు, పాలా శ్రీరామదాసు, బొక్కా శ్రీనివాస్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత బాబు బెయిలే కాకినాడ లో రాము హత్య కారణం..



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : డెడ్ బాడీ డోర్ డెలివరీ ముద్దాయి ఎమ్మెల్సీ అనంత బాబు కు వచ్చిన బెయిల్ చూసే కాకినాడ లో రాము ను తెలిగ్గా చంపి వేశారని, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ జరిగిన వరుస హత్యలు పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అధికారులకు పటిష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ కు వి ద సం ఐక్యవేదిక పిర్యాదు చేసింది.గత నెలలో పాయకరావుపేట లో జరిగిన హత్య, నిన్న కాకినాడ నడి పల్లి రాము హత్య నేపథ్యంలో వి ద సం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు హైదరాబాద్ వెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ జి సునీల్ కుమార్ ను నేరుగా కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లా ల్లో మూడు నెలల్లో ఆరుగురు దళిత యువకులు హత్యకు గురయ్యారన్నారు. శ్రీకాకుళం జిల్లా లో సుదర్శన్ రావు, నరేంద్ర కుమార్, విజయనగరం జిల్లా లో దేవులపల్లి వెంకటేష్, ఎచ్చెర్ల వీరయ్య, అనకాపల్లి జిల్లా లో వీర నాగేంద్ర, కాకినాడ జిల్లాలో రాము ఈ ఆరుగురు కేవలం రెండు నెలల్లో నే హత్య కాబడ్డారు న్నారు. కాకినాడ లో డ్రైవర్ ను హత్య చేసి న ఎమ్మెల్సీ అనంత బాబు కి బెయిల్ వచ్చి దర్జాగా అసెంబ్లీలో కూర్చు%శీ%టే ఇక నేరస్తుడు కి కోర్టులు చట్టం అంటే భయం లేకుండా పోయిందని అందుకే హంతకులు రెచ్చి పోయి దాడులకు తెగ బడుతు న్నారని పోలీసులు నిఘా, ముందస్తు చర్యలు లేక నే మాకు రక్షణ లేకుండా పోయిందని ఇది పూర్తిగా జగన్ సర్కారు వైఫల్యమే నని దుయ్యబట్టారు.జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఢిల్లీకి పిలిచి న్యాయ పరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.దీని పై కమిషన్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి ఎస్సీ కమిషన్ బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు..

## సిపిఐ కార్యాలయంలో సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 23 (ప్రజా పాలన ప్రతినిధి,) పల్నాడు జిల్లా నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిపిఐ ఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు మరియు మద్దుకూరి ఫౌండేషన్ అధినేత మద్దుకూరి అశోక్ కుమార్. గురువారం సిపిఐ కార్యాలయంలో సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా రాజగురుసుకుదేవులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాల్ని తృణప్రాయం అర్పించి ఉరికొయ్యే కొయ్యలను ముద్దాడిన భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు అన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి యువకులందరూ సర్దార్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు లను గడగడలాడించి పార్లమెంటులో బాంబు వేసి ముచ్చట్లు పుట్టించినటువంటి పోరాటయోధుడు సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు నేడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వెళ్లిపోయిన విభజించి పాలించిన నినాదంతో ఈరోజు కులాల మధ్య మతాల మధ్య ప్రాంతాల మధ్య భావోద్యో కాలను రాజకీయ పార్టీలు రెచ్చగొడుతున్నాయని కానీ సమ సమాజ స్థాపన కోసం సోషలిస్టు వ్యవస్థ కోసం పోరాటం చేసినటువంటి విప్లవ వీర కిశోరాలను సర్దార్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవు చంద్రశేఖర్ ఆజాద్ ఆదర్శం తీసుకోవాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాస రాంబాబు మద్దుకూరి ఫౌండేషన్ అధినేత మద్దుకూరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు ఈ వర్ధంతి సభలో ఏఐఎస్ఎఫ్ , ఏ ఐవై ఎఫ్. పట్టణ కార్యదర్శి గుండాల హర్ష సిపిఐ పట్టణ కార్యదర్శికార్యదర్శి వైదన వెంకట్ , ఉప్పలపాటి రంగయ్య , రోడ్డఆ0జిరెడ్డి , నాగేశ్వరావు ,యు రాజుజే ,హెల్దా , .శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల 21 రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రుల ఆరోగ్య ఉప కేంద్రాలులో అవగాహన సదస్సులు: జిల్లా వైద్య అధికారి డా"ఎం దుర్గారావు దొర



అమలాపురం మార్చి23 ప్రజాపాలన ప్రతినిధి. :క్షయ వ్యాధి నిర్మూలన పట్ల ఈనెల 24వ తేదీన ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూ లన దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు ఈనెల 24 వ తేదీ నుండి 21 రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్య ఉప కేంద్రాలు లో నిర్వ హించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గురువారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఆయన మరియు అదనపు డిఎంహెచ్వో క్షయ వ్యాధి నిర్మూలన అధికారిని సిహెచ్ వి భరత లక్ష్మి, పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమాల వివరాలను విశ దీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షల ట్రునట్ మిషన్ కేంద్రాలు 11 ఉన్నాయని వీటిలో అమలాపురం ముమ్మిడివరం టీ కొత్తపల్లి పి గన్నవరం, రాజోలు ,ఊబలంక ఆలమూరు రామచంద్రపురం మండపేట లలో ఉన్నాయని అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 7 ట్రీట్మెంట్ సెంటర్లు కలవని ప్రతి ట్రీట్మెంట్ యూనిట్లో పూర్తిస్థాయిలో సిబ్బంది వైద్య సేవలను అందిస్తార న్నారు. ఈ వైద్య పరీక్షల స్థితిగ తులను ని – క్షయ యాప్ లోఅప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు ప్రధానమంత్రి టీ.బి. ముక్తాభారత్ అభియాన్ క్షయ వ్యాధిగ్రస్తులకు ని – క్షయ యోజన ద్వారా ప్రతినెల 500 రూపాయలు ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం నిమిత్తం అందించడం జరుగుతుందన్నారు క్షయ వ్యాధిని అంతం చేయడానికి సమాజాన్ని సమర్థవంతంగా దీనిలో నిమగ్నం చేయడం కోసం క్షయ వ్యాధిగ్రస్తుల కోరకు ప్రధానమంత్రి టీ.బి. ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నమోదు కాపాడిన స్వచ్ఛంద సంస్థలు సహకార సంస్థలు కార్పొరేట్లు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఇతర సంస్థలు ఒక వ్యాధిగ్రస్తులకు నెలకు 500 రూపాయలతో కూడిన ఫుడ్ బాస్కెట్ను రోగులకు కనీసం ఆరు నెలల పాటు ఇచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రస్తుతం 777 మంది సాధారణ క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వీరిలో 33 మంది మొండి క్షయ రోగులు ఉన్నారని వీరికి ప్రత్యేక ట్రీట్మెంట్ కొనసాగుతోందన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి క్షయ వ్యాధి%శ్రీ% నిర్మూలన అధికారిణి సిహెచ్ వి భరత్ లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి టీ.బి. ముక్తా భారత్ అభియాన్ కింద జిల్లాలో 52 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు మూడు నెలల నుండి 103 ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టీ.బి.ని అంతం చేయగలమనే నినాద స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రజల భాగస్వా మ్యంతో నిర్మూలన కార్యక్రమాలను బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ బలిదానం.. నేటికీ స్ఫూర్తిదాయకం



రాజోలు మార్చి 23 ప్రజాపాలన ప్రతినిధి :భగత్ సింగ్ బలిదానం నేటిక స్పూర్తి దాయకమని ఆయన ఆశయ సాధనకై అందరం పనిచేయాలని సి పి ఎం పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సెలింగ్ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు గురువారం రాజోలు లో ఈరోజు అన్నారు. భగత్‌సింగ్,సుఖదేవ్, రాజ్‌గురు అమరులైన రోజు మన దేశాన్ని,రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి పరిరక్షించుకుని సమైక్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలనిఆదిశగా పోరాటాలను, ఉదియమాలను ముమ్మరం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈరోజు రాజోలు మండలం జగ్గంపేట సెంటర్లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భం గా మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వతంత్ర పోరాటంలో తన సహచరులతో పాటు భగత్‌సింగ్‌ను ఉరితీసే నాటికి అతనికి 24 ఏళ్లు కూడా నిండలేదు.అంత స్వల్ప జీవిత కాలంలో సైతం అతను చేపట్టిన కార్యక్రమాలు,ప్రదర్శించిన ధైర్య సాహసాలు చాలా గొప్పవి.లాఠీఛార్జితో లాలా లజపతిరారు ప్రాణాలను బలి తీసుకున్న శాండర్స్‌ను కాల్చి చంపడం,ఢిల్లీ పార్లమెంటులో బాంబులు వేయడం వంటి చర్యల వెనుక అతని ఆలోచనల్లో వ్యక్తమైన స్పష్టత, ఉద్యమం ఏ విధంగా ముందుకు సాగాలన్న దానిపై అతని ఆలోచనలు చాలా స్పష్టంగా మార్క్సిస్టు సిద్ధాంత భావజాలాన్ని ప్రతిబింబించాయని అన్నారు. భగత్ సింగ్ రాజ్ గురుదేవుల చేసిన ప్రాణత్యాగం నేడు దేశాన్ని పరిపాలన చేస్తున్న బిజెపి మతోన్మాద శక్తులు కార్పొరేట్ల అనుకూల విధానాల్ని ప్రదర్శిస్తూ పేద ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతూ కులం మతం పేరుతో ప్రజల మధ్య విచ్ఛిన్నం తీసుకొచ్చి దాడులకు తెగ పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అనేకమంది ప్రాణత్యాగాలు చేసి దేశానికి స్వతంత్రాన్ని సాధించుకున్నామని నేడు బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అందరూ సమైక్యంగా ఉద్యమించి గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వాన్ని కూలదోచున్నాడే భగత్ సింగ్ కి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు, బీర వెంకట్రావు, గోగి సిద్ధార్థ కుమార్, బల్ల పర్వతాలు కనపాలస్వామి, గుంజా మదర్ మదన్ ,లంక అభినాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపట. మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి,): పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రాజవరపు రాఘవేంద్రరావు,కోశాధికారి శాత్రాసుపల్లి శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పెద్దల ఆధ్వర్యంలో బుధవారం ప్రథమాంధ్ర పాలకుడు శాలివాహన శఖ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం మన్నెం పుల్లారెడ్డి హై స్కూల్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఉన్న శాలివాహన చక్రవర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రాజవరపు రాఘవేంద్రరావు,కోశాధికారి శాత్రాసుపల్లి శ్రీనివాసరావు మరియు కుమ్మర శాలివాహన సంఘం కమిటీ సభ్యులు,నాయకులు మాట్లాడుతూ ప్రథమాంధ్ర పాలకుడు శాలివాహన శఖ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి అలాగే ఉగాది పండగ ఒకేరోజు రావడం ఎంతో సంతోషంగా ఉందని.రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో గ్రామాల్లో ఉన్న కుమ్మర శాలివాహన కుటుంబ సభ్యులందరికి కూడా ఈ ఉగాది శోభకృతు నామ సంవత్సర పర్వదినమున అంతా మంచి జరగాలని.పట్టణంలో కుమ్మర శాలివాహన సోదరులందరూ ఎంతో అన్యోన్యంగా,ఐకమత్యంతో ఏ కార్యక్రమం చేసిన ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని.అందులో భాగంగా పట్టణ ప్రధాన రహదారిపై శాలివాహన చక్రవర్తి విగ్రహన్ని ప్రతిష్టించడం జరిగిందని.రానున్న రోజుల్లో ఇప్పుడున్న ప్రభుత్వం మా కులానికి కమ్యూనిటీ హాల్ కు 20 సెంట్లు స్థలాన్ని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని.అ స్థలం ఇవ్వడమే కాకుండా దాని కట్టుబడి నిమిత్తం 10 లక్షల రూపాయలు మా సంఘానికి అందిస్తామని చెప్పడం జరిగిందని.ఈ విషయంపై త్వరలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ని కలిసి ఆ నిధులు మంజూరు చెయ్యాలని కొరతమని.దాని భూమి పూజ కార్యక్రమం కూడా త్వరలో నిర్వహించే విధంగా మా సంఘ నాయకులు అందరూ కలిసి కృషి చేస్తామని తెలిపారు.తదనంతరం పాదాచారులకు పులిహోర,బజ్జి,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కుమ్మర శాలివాహన సంఘం కమిటీ సభ్యులు,నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## షాహిద్ దివాస్



జగ్గంపేట మార్చి 23 షాహిద్ దివాస్ కార్యక్రమం నెహ్రూ యువ కేంద్రం కాకినాడ వారి ఆధ్వర్యంలో ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఇజ్జిన మల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డలైన భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు చిన్న వయసులోనే దేశం కోసం తన ప్రాణాలను అర్పించినారు హింసవాదం నుండి అహింసావాదముగా ఆయుధము పట్టే లాలా లజపతిరాయ్ ని అతి దారుణంగా కొట్టి చంపిన బ్రిటిష్ అధికారిని కొట్టి చంపిన ముగ్గురిని మార్చి 23వ తేదీన సాయంత్రం 7:30 సమయంలో ఉరి తీసినారు ఉరిశిక్షకు భయపడినటువంటి భగత్ సింగ్ చిరునవ్వుతో ఉరితంబం ఎక్కినాడు 23 సంవత్సరాలు వయసులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసినాడు అని అన్నారు ట్రైనింగ్ ఆఫీసర్ విజయభాస్కర్ మాట్లాడుతూ 13వ ఎటనే దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలను అర్పించడం భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురుల త్యాగం ఎన్నటికీ మరువలేనిది మానవుడు ఎక్కువ కాలం జీవించాలని ఆశపడే రోజుల్లో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారిని తరతరాలుగా చరిత్రలో గుర్తించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు డా"ఉండ్రు ఆశీర్వాదం కు "చిత్రకళా గురుబ్రహ్మ" అవార్డు



అమలాపురం మార్చి 23 ప్రజాపాలన ప్రతినిధి.:తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రోటరీ కళ్యాణ మండపంలో " ఉగాది నంది పురస్కార మహోత్సవం గ౦ర౦వార౦ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా?యు . ఆశీర్వాదం కు ప్రముఖ నటుడు ఆర్ నారాయణ మూర్తి చేతులు మీదుగా "చిత్రకళా గురుబ్రహ్మ" అకార్డుతో ఉగాది నంది ప్రధానం చేశారు. ఈ సభలో కత్తిమండ ప్రతాప్, పిల్లంగోళ్ల లక్ష్మి, కుడిపూడి సత్యశైలజ, ఎస్ పి భారతి, అద్దంకి రాజుయోనా, తదితరులు పాల్గొన్నారు.

## తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్నాం..

### గుక్కెడు నీళ్లు ఇప్పించండి... మల్లి గుంట గ్రామ దళితులు



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్ :తొట్టంబేడు... తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్నామని మమ్ములను పట్టించుకునే నాధుడే లేడని ఆ గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తాటిపర్తి పంచాయతీ లోని మల్లీ గుంట దళిత వాడలో 100 కుటుంబాలు ఉన్నాయి. గత పది రోజులుగా తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నామని అయినా స్పందించడం లేదని, మమ్మలను పట్టించుకునే నాధుడే లేరా అని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు తాగడానికి గుక్కెడు నీళ్లు ఇప్పించాలని ఆ గ్రామ దళితులు వేడుకుంటున్నారు.

## ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగాఏర్పాటు చేసిన నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ 50 అడుగుల ఫ్లెక్సీ చూపరులను ఆకట్టుకుంది.అలాగే భారీ క్రేన్ తో 100 కేజీల కేకును ఏర్పాటు చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి నేత అనిల్ ఫ్లెక్సీకి రక్త తిలకం దిద్దారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మహిధర్ రెడ్డి, కీచు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు.. డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి): ఉగాది మన తెలుగువారి తొలి పండుగ,ఉ అనగ నక్షత్రం,గ అనగ గమనం,అది అనగ మొదలు అని అర్థం, నక్షత్ర గమనం ద్వారా మారే సంవత్సరానికి ఇది మొదటి రోజు కాబట్టి ఉగాదిగా జరుపుకుంటాం.ఉగాది పచ్చడి తెలుగు వారికి ఎంతో ప్రత్యేకమైనది, తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి, జీవితం సుఖదుఃఖాల సమ్మేళనం అని తెలిపేది ఉగాది పచ్చడి, ఈ సంవత్సరం మీకు అన్ని శుభాలు జరగాలని, కష్టలు తొలిగిపోవాలని, ఆయువరొగ్యాలు, అష్టైశ్వర్యలు ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. అనంతరం ఇస్సపాలెం అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజ మరియు పంచాంగ లో పాల్గొని అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో యంత్రాంగము ఏర్పాటు చేసిన "శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకల" పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ , అడిషనల్ బిందు మాధవ్ , డిఆర్ఓ వినాయకుని ,ఆర్డీవో ,ఎమ్మార్వో ,పిడి ,ఎంపీపీ ,జెడ్పీటీసీ ,పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి ,పలువురి పదవి విరమణ పొందిన పెద్దలు,ఉపాధ్యాయులు, జిల్లా మరియు మండల ఉన్నతాధిరులు హాజరు మరియు కళాకారులు మరియు చిన్నారులతో అలంకరించిన నాటక ప్రదర్శనలు అనంతరం ఉత్తమ అవార్డులతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పెద్దలు పాల్గొన్నారు..

## ఘనంగా సేవ్ జర్నలిస్ట్ డే



కారంపూడి.. మార్చ్23..ప్రజాపాలన.. ప్రతినిధి :మండల కేంద్రమైన కారంపూడిలో ఐజేయూ పిలుపుమేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమం గురువారం నిర్వహించారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జర్నలిస్టులు కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు జర్నలిస్టులకు రాష్ట్రంలో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కారంపూడి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సూరేపల్లి కోటేశ్వరరావు సీనియర్ జర్నలిస్టులు షేక్ మక్బూల్ జానీ బాషా, %ఎ%.కోటేశ్వరరావు, కోటా రవి కుమార్, సముద్రాల సాయి, బాణావత్ రాజేష్ నాయక్, రవితేజ, ఆజేష్, లక్ష్మయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు..

# తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కన్నుల పండువగా ఉగాది మహోత్సవం

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది మహోత్సవ వేడుకలు నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం మల్లాది వేంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, అధికార భాష సంఘం అధ్యక్షులు విజయ్ బాబు, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. తొలుత విష్ణు సహస్రనామ పారాయణం, కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలు, వేద పండితులచే వేద స్వస్తి నిర్వహించారు. అనంతరం జ్యోతిష్య విశారద కప్పగంతుల సుబ్బరామ సోమయాజి పంచాంగ పఠనం చేశారు. పంచాంగ శ్రవణం వల్ల సౌభాగ్యం, సంపద, దీర్ఘాయుష్షు కలిగి వ్యాధి బాధలు తొలగుతాయని సుబ్బరామ సోమయాజి చెప్పారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు మాట్లాడుతూ తెలుగు జాతికి ముఖ్యమైన పండుగ ఉగాది అని తెలిపారు. బ్రహ్మ ఉగాది రోజునే సృష్టిని ప్రారంభించాడని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. పూర్వం రాజులు ప్రతిరోజూ పంచాంగ శ్రవణం చేసేవారని, ఇది ఎంతో పుణ్యఫలమని అన్నారు. ఉగాది పచ్చడిలో జీవితసారం దాగి ఉందన్నారు. ఉగాది పచ్చడి ఆరు రుచుల సమ్మేళనమని, ప్రతి రుచికీ ఒక అనుభూతి ఉంటుందని తెలిపారు. ఆ అనుభూతుల సమ్మేళనమే జీవితమని తెలియజేశారు. పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అనంతమైన కాలచక్రాన్ని, దాని స్థితిగతులను ఉగాది పండుగ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఉగాది పచ్చడిలోని రుచులు జీవనగమనంలో ఎదురయ్యే అన్నిరకాల అనుభూతులను తెలియజేస్తాయన్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన అద్భుతమైన గజల్స్ తో గజల్ శ్రీనివాస్ సభికులను అలరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు చేతులమీదుగా పంచాంగకర్తను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంగీత, సాహిత్య, కళా రంగాలలో సేవలసిందిస్తున్న పలువురు ప్రముఖులను పురస్కారాలతో సత్కరించారు. ప్రముఖ గజల్ గాయకులు శ్రీ గజల్ శ్రీనివాస్, ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ ద్రోవి పార్థసారథి, ప్రముఖ వయోలిన్ విద్యాంసులు పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, సుప్రసిద్ధ మృదంగ విద్వాంసురాలు పద్మశ్రీ దండమూడి సుమతీ రామ్మోహన్ రావు, కర్ణాటక సంగీత విద్యాంసులు శ్రీ మల్లాది సూరిబాబు, ఆధ్యాత్మికవేత్త శ్రీ రాణి నరసింహమూర్తి, అవధాన సరస్వతి శ్రీ పాలపర్తి శ్యామలానందప్రసాద్, సుప్రసిద్ధ కర్ణాటక సంగీత కళాకారులు శ్రీ మోదుమూడి సుధాకర్, ప్రముఖ సంస్కృత అధ్యాపకులు శ్రీ ఉపద్రష్ట వెంకట రమణమూర్తి, అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ, డాక్టర్ శ్రీ జి.ఈశ్వర్, తెలుగు అధ్యాపకులు శ్రీ వలివేటి వెంకట శివరామకృష్ణ, ప్రముఖ కూచిపూడి కళాకారులు శ్రీ భాగవతుల వెంకట రామశర్మలను మల్లాది ఛారిటబుల్ ట్రస్ట్ విశిష్ట పురస్కారాలతో గౌరవించారు. అనంతరం ఉగాది పచ్చడి, ప్రసాదం వితరణ చేశారు. పంచాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, మల్లాది వేంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మల్లాది రాజేంద్ర, విష్ణు సహస్రనామ పారాయణ మండలి కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి, సభ్యులు యల్లాప్రగఢ సుధీర్, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ఇసరపు దేవి, యరగొర్ల తిరుపతమ్మ, పెనుమత్స శిరీష, ఉమ్మడి రమాదేవి, ఉద్ధంటి సునీత, కుక్కల అనిత, శర్వాణీ మూర్తి, కొంగితల లక్ష్మీపతి, జానారెడ్డి, నగర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



ముప్పాళ్ల ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ సుభద్ర బలభద్ర సహిత శ్రీ జగన్నాథ స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా ఆ గ్రామ ప్రజల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు విచ్చేయడం జరిగినది అక్కడి గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా కోలాహలంగా ఆహ్వానించడం జరిగినది మొదట చాగంటి వారి పాలెం లోని జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా బొర్రా వెంకట అప్పారావు గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీనీ మరింత బలంగా నియోజకవర్గంలో అలాగే గ్రామాలలో గడపగడపకు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను వారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని 2024లో ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది అలాగే గ్రామ ప్రజలతో మమేకమై అందరు కలిసికట్టుగా కృషిచేసి గ్రామంలో పార్టీని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీని రెండు పార్టీల కంటే బలంగా ముందుకు తీసుకెళ్లాలని కూడా పిలుపునివ్వడం జరిగినది అలాగే మండలంలోని కొంతమంది నాయకులని శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించడం కూడా జరిగినది ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల సిరిగిరి పవన్ కుమార్ గారు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ గారు చాగంటి వారి పాలెం గ్రామ అధ్యక్షుడు ఆళ్ళ రమేష్ రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు మైనార్టీ నాయకులు జాన్ పీరా కోట తిలక్ మండల యూత్ లీడర్ షేక్ బాషా అలాగే మండల నాయకులు మండల కమిటీ మెంబర్స్ చాగంటివారిపాలెం గ్రామ నాయకులు పోతంశెట్టి అంజి జమ్ముల వాసు జమ్ముల శ్రీను కృష్ణారెడ్డి అలాగే గ్రామ జనసైనికులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఘనవిజయం చేశారు

## త్రికోటేశ్వర స్వామి వారికి మెయింటెనెన్స్ ఆఫ్ గ్రీన్ జోన్ వారి ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ ప్రధానం చేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 23. (ప్రజాపాలన ప్రతినిధి): కోటప్పకొండ పుణ్యక్షేత్రం పై శ్రీ మేధా దక్షిణామూర్తి స్వరూపంగా వెలసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు మెయింటెనెన్స్ ఆఫ్ గ్రీన్ జోన్ వారి ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు.కోటప్పకొండ అభివృద్ధికి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తూ గతంలో ఎన్నడు లేని విధంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి ఎన్నో పలు అభివృద్ధి పనులు శ్రీకారం చేశారు మొన్న తిరునాళ్లకు సందర్భంగా సెంటర్ లైటింగ్ గాని నూతనంగా ప్రభల దగ్గరికి వెళ్లే బ్రిడ్జి నిర్మాణం, ఎల్లమంద గ్రామం దగ్గర నూతనంగా నిర్మించబడుతున్న బ్రెజిను అతి త్వరలో ప్రారంభించనున్నారు, నూతనంగా మెట్ల మార్గం ద్వారా పాత కోటయ్య స్వామి చేరేటకు 2000 రాతి మెట్లు నిర్మించుటకు గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో 5 లక్షల రూపాయలు విరాళం చేశారు, అదేవిధంగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయల గారు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నియోజకవర్గంలో పలువురు తమ వంతు సహాయంగా మెట్ల నిర్మాణం కొరకు 1కోటి రూపాయల మరియు దాదాపు 500 రాతి మెట్లు విరాళాలు ప్రకటించారు, ఈ మెట్లు నిర్మాణం ఖర్చు దాదాపు 4 కోట్లుగా ఖర్చుతో చేపట్టనున్నారు, అదేవిధంగా మెట్టుకో దాత పథకం కింద 20వేల రూపాయలు మెట్టుకు ఎవరైనా చేయదలుచుకున్న వారు కోటప్పకొండ ఈవో నెంబర్ కు 9494289008 సంప్రదించవలసిందిగా కోరుచున్నాము..ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు గౌ.శ్రీ అంబటి రాంబాబు , శాసనసభ్యులు గౌ.డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ , అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ , ఆధీకృత అధికారి శివయ్య తదితరులు పాల్గొన్నారు..

## రామవరం సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 23: జగ్గంపేట, రామవరం గ్రామాల మధ్య జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సత్తమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవములు ఈనెల 21వ తేదీ మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గరగలఆట, కోలాటం, డాన్స్ బేబీ డ డాన్స్, కాళికా నృత్యం, మిరుమిట్లు కొలిపే బాణాసంచా కాల్పులతో, రంగురంగుల విద్యుత్ దీపా అలంకరణతో ఎంతో వైభవంగా జరిగింది. గురువారం నాడు అమ్మవారి ఆలయం వద్ద 4000 మందికి మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట రామవరం గ్రామాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది సత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సరిహద్దురాళ్లు ఏర్పాటు కోసం అమరావతి నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్: పాల్గొన్న అంబేద్కర్ జిల్లా, డి ఆర్ ఓ సత్తిబాబు



అమలాపురం మార్చి23 ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ద్వారా రీ సర్వే ను ప్రతి అంశంలో జవాబుదారీతనం పూర్తిస్థాయి అవగాహనతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈరోజు గురువారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి సాయి ప్రసాద్ వివిధ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ అమరావతి నుండి నిర్వహించి రి సర్వే కు సంబంధించి రోజువారి డ్రోన్ల వినియోగం సరిహద్దురాళ్లు ఏర్పాటు, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు చెక్ పాయింట్లు గుర్తింపు, 13 నోటిఫికేషన్ 9(2) 10(2) నోటిఫికేషన్ జారీ, మ్యుటేషన్లు గ్రీవెన్సు, పరిష్కారం, డ్రాఫ్ట్ ఆర్ వో ఆర్, ఫైనల్ ఆర్ వో ఆర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారుల డేటా ఎంట్రీ ఇత్యాది అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే అనేది క్లిష్టతరమైన ప్రక్రియని పూర్తి అవగాహనతో మరియు జవాబుదారీతనంతో సర్వే చేపడుతూ ఖచ్చితత్వంతో కూడిన మరియు భవిష్యత్తులో భూ వివాదాలకు చెక్కుపెట్టే విధంగా సర్వే సమర్థవంతంగా నిర్వహిం చాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ భూ యజమా ని పేరిట హక్కు పత్రాల పంపిణీ ప్రక్రియలు స్పష్టతతో చేపట్టి భావిత రాలకు వివాదరహిత భూములను అందించేందుకు ప్రతి దశను సమర్థ వంతంగా చేపట్టాలన్నారు. సరిహద్దు రాళ్లు, చెక్ పాయింట్లు గుర్తింపు, తో పాటుగా రోజువారి డ్రోన్ల వినియోగాన్ని పెంచి ప్రక్రియ నిర్దేశిత కాలవ్యవధి నాటికి పూర్తి చేయాల న్నారు మొదటి దశ రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూ యజమానులు స్పందనను కూడా స్వీకరించాలని క్షేత్రస్థాయి అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత ముద్రబోయిన పుట్టినరోజు వేడుకలు



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలోని జేబీఎల్ వృద్ధాశ్రమంలో నూజివీడు పట్టణంలోని 19 వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ తుమ్మలపల్లి అశోక్ ఆధ్వర్యంలో టిడిపి నేత ముద్రబోయిన వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి, వృద్ధులైన పెద్దలకు పండ్లు పోషకాహారం పంపిణీ చేశారు. అనంతరం ముద్రబోయిన వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పెద్దలైన వృద్ధులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత తుమ్మలపల్లి అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్ర పోయిన వెంకటేశ్వరరావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో ముద్ర బోయిన గెలుపొందాలని, అందుకు టిడిపి సైనికులు కార్యకర్తల పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ తురక మాణిక్యాలరావు, క్లస్టర్ ఇంచార్జ మండా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ సెక్రటరీ పల్లి నాగరాజు, కౌన్సిలర్ కొమ్మన విజయ, దాసరి స్వామి, బీసీ సెల్ నేత తలపంటి రాజశేఖర్, టిడిపి మాజీ కౌన్సిలర్ రిమ్మనపూడి నాగమణి, టిడిపి నేతలు జాకబ్, వణుకూరి సోమయ్య, మల్లవల్లి ముసలయ్య, ఎండూరి మరియన్న, దుగ్గిరాల ప్రసాద్, పులపాక చంటి, తుల్లిమిల్లి కుమార్, పులపాక వాసు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మరో ఓటిటి సంస్థ బాలయ్యతో భారీ ప్లాన్.?



ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా మరి సరికొత్త ఊహించని అవతార్స్ లో చేస్తున్న సినిమా కోసం తెలిసిందే. దీనిని దర్శకుడు అనీల్ రావిపూడి అయితే తెరకెక్కిస్తుండగా భారీ అంచనాలు ఇక దీనిపై నెలకొన్నాయి. మరి ఈ సాలిడ్ ప్రాజెక్ట్ తో సిల్వర్ స్క్రీన్స్ పై అలరిస్తున్న బాలయ్య ఆహా లో సెన్సేషనల్ టాక్ షో తో అదిరే ఓటిటి ఎంట్రీ ఇచ్చారు.మరి దాని తర్వాత ఆహా లోనే మరో షో లో జడ్జి గా పాల్గొన్న బాలయ్య తో అయితే మరో ప్రముఖ ఓటిటి సంస్థ అయితే ఏకంగా ఓ వెబ్ సిరీస్ ప్లాన్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. మరి ఇది భారీ లెవెల్లో హంగులతో అయితే ప్లాన్ చేస్తున్నారట. దీనితో బాలయ్య నుంచి ఓ వెబ్ సిరీస్ ని కూడా మనం ఆశించవచ్చని చెప్పాలి. అలాగే ఈ సంస్థ ఏంటి? ఎప్పుడు నుంచి ఈ సిరీస్ స్టార్ట్ అవుతుంది అనే ఇతర వివరాలు మున్ముందు అందించనున్నాము.

## ఈసారైనా కృష్ణవంశీ బిజీ అవుతారా!

ఎట్టకేలకు క్రియేటివ్ మేకర్ కృష్ణవంశీ 'రంగమార్తాండ' సక్సెస్ అయింది. సినిమాకి పాజిటివ్ రివ్యూలే వచ్చాయి. తొలి షోతోనే హిట్ బొమ్మ అని విమర్శకులు మెచ్చారు. కృష్ణవంశీ ఈజ్ బ్యాక్ అనిపించారు. అంతకు ముందే సినిమాకి అన్ని పాజిటివ్ వైబ్స్ ఉన్నా? ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారా? అన్న టెన్షన్ లోలోపల ఉండేది. ఇప్పుడా టెన్షన్ నుంచి వంశీ పూర్తిగా బయటకు వచ్చేసారు.తన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందన్న ఆనందంలో ఉన్నారు. అయితే అంతిమంగా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాలు సాధిస్తుంది! అన్న లెక్క తేలడానికి కొంచెం సమయం పడుతుంది. మరి సినిమా కమర్శియల్ గా వర్కౌట్ అవుతుందా? అన్నది తర్వాత డిసైడ్ అవుతుంది. ప్రస్తుతానికైతే వంశీ రిలాక్స్ అయిపోయారు. ప్రకాష్ రాజ్ తనకి అప్పగించిన బాధ్యతల్ని దిగ్విజయంగా పూర్తిచేసారు.ప్రకాష్ రాజ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారు.



ఎందుకంటే ఆయన చెప్పాడు కాబట్టే వంశీ ఈ సినిమా చేసారు. మరి ఇప్పుడైనా కృష్ణవంశీని స్టార్ హీరోలు నమ్ముతారా? అన్నది చూడాలి. 'చందమామ' తర్వాత కృష్ణ వంశీకి చెప్పుకోదగ్గ సక్సెస్ ఒక్కటీ లేదు. ఆ సినిమా తర్వాత వరుసగా ఆరు సినిమాలు నిరాశపరిచాయి. 'గోవిందుడు అందరివాడేలే' సినిమా సమయంలో వంశీ పనైపోయిందని విమర్శలొచ్చాయి.ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వక పోవడంతో? ఇక అవకాశాలు కష్టమే అనుకున్న సమయంలో తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'నక్షత్రం' తెరకెక్కించి విఫలమయ్యారు. దీంతో ఐదేళ్ల పాటు గ్యాప్ వచ్చింది. ఏ హీరో - నిర్మాత అవకాశం ఇవ్వలేదు. ఈ క్రమంలో మరాఠీ సినిమా 'నట సామ్రాట్' ని 'రంగమార్తాండ' గా రీమేక్ చేసారు. అదీ ప్రకాష్ రాజ్ ప్రోత్సహంతోనే జరిగింది. మరి తాజా సక్సెస్ కృష్ణవంశీని మళ్లీ బిజీ దర్శకుడిగా మారుస్తుందా? స్టార్ హీరోలు అవకాశాలు కల్పిస్తారా? అన్నది చూడాలి.అయితే 'రంగమార్తాండ' రీమేక్ కథ కావడం వంశీపై కొంత ప్రతికూలత పడే అవకాశం ఉంది. సొంత కథతో హిట్ కొడితే ఆ లెక్క మార్కెట్ లో వేరే లెవల్లో ఉంటుంది. రీమేక్ సినిమాతో హిట్ అంటే? చాలా సమీకరణాలు తెరపైకి వస్తుంటాయి. గతంలో రీమేక్ లు చేసి హిట్లు అందుకున్న కొంత మంది దర్శకులు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నారు. పైగా ఇప్పుడు హీరోలంతా పాన్ ఇండియా కంటెంట్ ని చూజ్ చేసుకుం టున్నారు. అదీ ట్రెండింగ్ కాన్సెప్ట్ ఉండేలా చూసుకుం టున్నారు. వీలైనంత వరకూ పాన్ ఇండియా దర్శకులకే పెద్ద పీట వేస్తున్నారు. రామ్ చరణ్- మహేష్- ఎన్టీఆర్ లాంటి స్టార్లను కృష్ణ వంశీ ఇప్పుడున్న స్థితిలో ఒప్పించడం అంటే చిన్న విషయం కాదు. వాళ్లంతా నవతరం దర్శకులవైపు మొగ్గు చూపుతున్నారు. ఒక్క సినిమా అయినా అది సాలిడ్ హిట్ అయితే! మరో ఆలోచన లేకుండా పిలిచి మరీ ఛాన్స్ ఇస్తున్నారు. మరి అంత సాలిడ్ సక్సెస్ 'రంగమార్తాండ' బాక్సాఫీస్ వద్ద నమోదు చేస్తుందా? అన్నది చూడాలి.

## కట్టుకుంటున్న "కృష్ణగాడు అంటే ఒక రేంజ్" టీజర్



వెండితెరపై ఇప్పటికే ఎన్నో ప్రేమ కథలు వచ్చాయి. ఇంకా వస్తూనే ఉంటాయి. లవ్ స్టోరీలు అనేవి ఎప్పటికీ ఎవర్ గ్రీన్ జానర్లు. యూత్ ఆడియెన్స్ ఎప్పుడూ కూడా లవ్ స్టోరీలను ఆదరిస్తూనే ఉంటారు. ఇప్పుడు కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అంటూ రాబోతోన్న ప్రేమ కథ మీద సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఏర్పడింది. కొత్త హీరో హీరోయిన్లను పరిచయం చేస్తూ కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అనే సినిమాను శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి బ్యానర్ మీద పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎన్నో చిత్రాలకు దర్శకత్వ శాఖలో పని చేసిన రాజేష్ దొండపాటి ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం కాబోతున్నారు. రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న కృష్ణగాడు అంటే ఒక రేంజ్ మూవీకి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను ఇప్పటికే మొదలు పెట్టింది చిత్రయూనిట్. ఇదివరకు డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉగాది సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మరో అప్డేట్ గా ఈ మూవీ టీజర్‌ను వదిలింది.

## ఇక అంతా నీ చేతుల్లోనే ఉంది తారక్!


శ్రీదేవి కుమార్తె అయిన జాన్వీ కపూర్ కు చెప్పుకోదగ్గ హిట్ అయితే లేదనే చెప్పాలి. మరాఠీ బ్లాక్ బస్టర్ సినిమా సైరత్ ను బాలీవుడ్ లో ధడక్ పేరుతో తెరకెక్కించగా అందులో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ సినిమాతో ఒక మాదిరి హిట్టు అందుకుంది ఈ భామ. ఆ తర్వాత ఆమె చేసిన సినిమాలు ఏవి ఆమెకు పెద్దగా పేరు తీసుకురాలేదు. ఆమె చేసిన సినిమాలన్నీ చిన్న బడ్జెట్ సినిమాలు... అవి కూడా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలు కావడంతో పెద్దగా థియేటర్లకు ప్రేక్షకులను కూడా రప్పించ లేకపోయాయి.అయితే తెలుగులో ఈ భామ.. ఎన్టీఆర్ 30 సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇటీవల ఆమె బర్త్డే సందర్భంగా ఓ పోస్టర్ను చిత్ర యూనిట్ చేసింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పైనే ఈ భామ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న 'ఎన్టీఆర్ 30 సినిమా ఎట్టకేలకు ఈరోజు లాంచ్ అయ్యింది. ఈ పూజ కార్యక్రమాలకు సినీ ప్రముఖులు హాజరయ్యారు.రాజమౌళితో ఎన్టీఆర్ జాన్వీ సరదాగా ముచ్చట్లు పెట్టారు. ఎన్టీఆర్ అందరిని ఆప్యాయంగా పలకరించారు. అయితే ఈ పూజా కార్యక్రమాల్లో జాన్వి ఎన్టీఆర్ ఫోటో ఒకటి వైరల్ గా మారింది. ఎన్టీఆర్ చేతుల్లో జాన్వి చేతులు పెట్టింది. ఇక ఈ సినిమానే తను నమ్ముకున్నట్లు అర్థమవుతుంది. ఇక ఫోటో చూస్తుంటే ఎన్టీఆర్ తనకు హామీ ఇస్తున్నట్లు నెటిజన్స్ అనుకుంటున్నారు. ఇక ఈ సినిమాతో జాన్వి తెలుగులో హిట్ కొడుతుందో లేదో చూడాలి.ఇదిలా ఉంటే ఆర్ఆర్అర్ సినిమా తర్వాత



ఎన్టీఆర్ చేస్తున్న సినిమా ఇది. రాజమౌళి సినిమా చేసిన తర్వాత ఏ హీరో హిట్టు కొట్టలేదు. మొన్న రామ్ చరణ్ ఆచార్యతో ఫ్లాప్ అందుకున్న విషయం తెలిసిందే. మరి ఎన్టీఆర్ పరిస్థితి హిట్టు కొడుతాడో లేదో చూడాలి. ఇక ఎన్టీఆర్ 30 సినిమాకు నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. అనిరుధ్ రవి చంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇక ఈ సినిమాపై అటు కొరటాల ఇటు జాన్వి కపూర్ ఎన్టీఆర్ భారీ గానే ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

## రానాతో నాగచైతన్య బిజినెస్ డీల్స్!

టాలీవుడ్ లో యంగ్ హీరోలుగా తమ కంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటులు దగ్గుబాటి రానా అక్కినేని నాగచైతన్య. వీరిద్దరూ కూడా సొంత బావలు అనే సంగతి అందరికీ తెలిసిందే. అయితే రానా కమర్షియల్ హీరోగా కాకుండా నటుడిగా తనను తాను ఎస్టాబ్లిష్ చేసుకుంటూ డిఫరెంట్ కథలతో సినిమాలు చేసే ప్రయత్నం చేస్తున్నాడు. తాజాగా రానా నాయుడు వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బాబాయ్ వెంకటేష్ తో కలిసి ఈ వెబ్ సిరీస్ లో రానా నటించడం విశేషం. ఇదిలా ఉంటే రానా స్పిరిట్ మీడియా అనే ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి వెబ్ సిరీస్ లో నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న సంగతి అందరికీ తెలిసిందే. తన ప్రొడక్షన్






హౌస్ ద్వారా కొత్త కొత్త కథలను ప్రేక్షకులకు అందించే ప్రయత్నం చేస్తున్నారు.తాజాగా మాయాబజార్ అనే వెబ్ సిరీస్ రానా తన ప్రొడక్షన్ హౌస్ ద్వారా స్టార్ట్ చేశారు. గౌతమ్ చల్లగుల్ల అనే లేడీ డైరెక్టర్ ని ఈ వెబ్ సిరీస్ ద్వారా పరిచయం చేస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ లో ఇప్పుడు నాగచైతన్య కూడా నిర్మాణ భాగస్వామిగా మారడం విశేషం. మొదటిసారిగా నాగచైతన్య నటుడుగా కాకుండా నిర్మాతగా ఈ వెబ్ సిరీస్ పై పెట్టుబడి పెడుతున్నాడు.ప్రస్తుతం ఈ మాయాబజార్ వెబ్ సిరీస్ షూటింగ్ జరుగుతుంది. ఇందులో ఈషా రెబ్బ నరేష్ విజయ్ కృష్ణ నవదీప్ హరితేజ ఝాన్సీ లాంటి కీలక నటులు నటిస్తున్నారు. మినిమం స్టార్ కాస్టింగ్ తో ఈ వెబ్ సిరీస్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతూ ఉండడం విశేషం. ఇక త్వరలో దీనిని ఓటీపీ స్ట్రీమింగ్ కు రెడీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో నాగచైతన్య రానా కలిసి మాయాబజార్ ప్రమోషన్ పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టబోతున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న సమాచారం.ఇదిలా ఉంటే నాగచైతన్య ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో కస్టడీ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతుంది. వేసవిలో ప్రేక్షకుల ముందుకి రాబోతుంది. మాస్ కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమాని వెంకట్ ప్రభు తెరకెక్కిస్తున్నారు. మరోవైపు రానా కూడా కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## 3 పాన్ వరల్డ్ సినిమాలతో ప్రభాస్ క్రేజీ లైనప్.!



మన టాలీవుడ్ లో ప్రస్తుత తరం స్టార్ హీరోస్ నుంచి పాన్ ఇండియా లెవెల్లో మొట్ట మొదటిగా పాగా వేసిన హీరో ఎవరన్నా ఉన్నారు అంటే అది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అనే చెప్పాలి. బాహుబలి తర్వాత నుంచి పాన్ ఇండియా లెవెల్లో క్రేజీ ఫాలోయింగ్ అండ్ మార్కెట్ ని తెచ్చుకున్న ప్రభాస్ ఇప్పుడు వరల్డ్ మార్కెట్ పై అయితే కన్నేశాడు.అవ్వడానికి మొదటగా పాన్ వరల్డ్ సినిమాగా దర్శకుడు నాగ్ అశ్విన్ తో భారీ సినిమా "ప్రాజెక్ట్ కే" ని మొదటగా అనౌన్స్ చేయగా ఇప్పుడు దానితో పాటుగా మరో రెండు సినిమాలు కూడా వరల్డ్ లెవెల్లో రిలీజ్ కానున్నాయి. మరి ఈ సినిమాలే "ఆదిపురుష్" మరియు "సలార్" చిత్రాలు. మొదట ఈ సినిమాలు రెండు కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ గానే అనౌన్స్ కాగా ఇప్పుడు అయితే హాలీవుడ్ రిలీజ్ కి కూడా సిద్ధం అవుతున్నాయి. మొదటగా దర్శకుడు ఓంరౌత్ అయితే ఆదిపురుష్ ని ఇంగ్లీష్ రిలీజ్ ని కూడా కన్ఫర్మ్ చేయగా ఇప్పుడు సలార్ కూడా ఇంగ్లీష్ రిలీజ్ ఉంటుంది అని స్ట్రాంగ్ బజ్ వినిపిస్తుంది. దీనితో వరుసగా మూడు సినిమాలు ప్రభాస్ నుంచి ఇంటర్నేషనల్ లెవెల్లో ఉండనున్నాయని చెప్పాలి. ఇక వీటి తర్వాత ప్రభాస్ ఫేమ్ ఎలా ఉంటుందో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com